ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 29, జనవరి 2023 | 16 పేజీలు

# ఏసీడీల పేరుతో అదనపు భారం

సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు




16లో..



బదిలీల్లో పావులు కదుపుతున్న ఓ ఉపాధ్యాయ సంఘం
గవర్నమెంట్ కోటాలో లోకల్‌బాడీకి అవకాశం ఎలా.?
డీఈఓ కార్యాలయం వేదికగా గోల్‌మాల్
లక్షల రూపాయలు చేతుల మారుతున్న వైనం..?
ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఇతర ఉపాధ్యాయ సంఘాలు



# ఉపాధ్యాయ బదిలీల్లో.. అధికారుల చేతివాటం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, - ప్రభాతవార్త: ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విద్యాశాఖలో పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని అధికారులు హడావుడిగా జాబితాను తయారు చేస్తున్నారు. సీనియార్టీ ప్రకారం జాబితాను తయారు చేయడంలో జిల్లా విద్యాశాఖాధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. అధికారులు తమకు అనుకూలంగా ఉన్న వారిని, అసలు సీనియార్టీలో లేని వారిని కూడా తెచ్చిపెట్టి మరీ బదిలీలు, ప్రమోషన్లు కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన బదిలీల్లో ముగ్గురు ఎంపీపీఎస్ ఉపాధ్యాయులకు గవర్నమెంట్ కోటాలో ప్రమోషన్ ఇచ్చేందుకు అధికారులు అంతా సిద్ధం చేసేశారు. ఇక ఆర్డర్ ఇవ్వాల్సిందే మిగిలింది. అయితే గవర్నమెంట్ కోటా, లోకల్‌బాడీ కోటా ఇలా వేరుగా చేయాల్సి ఉండగా లోకల్ బడీకి ఈ ప్రమోషన్‌లో ఎలా అవకాశం ఇస్తారంటూ ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



భద్రాద్రి రామయ్య సన్నిధికి

# పోటెత్తిన భక్తజనం



రామనామంతో మారుమోగిన భద్రాద్రి
నేత్రానందపర్వంగా శ్రీసీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం
కళ్యాణాన్ని అధిక సంఖ్యలో కన్నులారా వీక్షించి తరించిన భక్తజనం
వైభవోపేతంగా సూర్యప్రభావాహన సేవ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానం శనివారం భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది. రథసప్తమిని పురస్కరించుకుని అనేక మంది భక్తులు భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం మొత్తం శ్రీరామ జయ రామ జయ జయ రామ నామజపంతో మారుమోగింది. అనేకమంది దంపతులు



# అప్రకటిత విద్యుత్ కోతలతో గగ్గోలు

ప్రచారానికే పరిమితం అవుతున్న 24 గంటల ఉచిత కరెంటు
కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి
పత్తి, మిర్చి పంటలు వైరస్‌తో నాశనం

ఖమ్మం, ప్రభాతవార్త

ట్రాన్స్‌కో అధికారులు చేపడుతున్న అప్రకటిత కరెంటు కోతల వలన రైతాంగం దిగాలు చెందుతున్నారు. ప్రస్తుతం మిర్చి, మొక్కజొన్న, పసుపు, ఇతర పంటలకు వ్యవసాయ బావుల నుంచి సాగు నీరు అందించాల్సి ఉంటుంది. ఇన్ని రోజులు 24గంటల త్రీఫేజ్ కరెంటు సరఫరా అయ్యేది ఎలాంటి సమాచారం లేకుండా గత వారం పది రోజుల నుంచి కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడే పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో రైతులు వ్యవసాయ పంటలకు నీరు పెట్టాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.





# పడకేసిన పారిశుద్ధ్యం

తాత్కాలిక ఉద్యోగుల ఇష్టారాజ్యం
మేస్త్రీ కరుణిస్తేనే పారిశుద్ధ్యం
పర్యవేక్షించాల్సిన కార్యదర్శి కాలు కదపడు
బాలికోన్నత పాఠశాలలో రహదారిపై ప్రవహిస్తున్న మురికినీరు
సమస్యలపై కార్యాలయానికి వెళ్ళిన ప్రజలకు కార్యదర్శి దర్శనమే కరువు

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం పేరు చెప్పగానే పవిత్రమైన పుణ్యక్షేత్రంగా, దక్షిణ అయోధ్యగా, ఆధ్యాత్మికకు మారుపేరుగా చెప్పుకుంటారు. అంతటి పవిత్రమైన పుణ్యక్షేత్రానికి నిత్యం దేశవ్యాప్తంగా అనేక మంది భక్తులు శ్రీరామచంద్రుడి దర్శనార్థం రామాలయానికి వస్తుంటారు. అంతటి పవిత్రమైన పుణ్యక్షేత్రంలో గత కొంతకాలంగా పారిశుద్ధ్యం పడకేసింది. భద్రాచలం గ్రామపంచాయతీలో 20 వార్డులు కలిగి ఉండగా

ఇట్టి వార్డుల్లో పారిశుద్ధ్యం కొరకు సుమారు 215 మంది పారిశుద్ధ్య కార్మికులు వీరిని పర్యవేక్షిస్తూ పనులు నిర్వహించడానికి 13 మంది మేస్త్రీలు, తాత్కాలికంగా పనిచేస్తున్నారు. అదేవిధంగా పంచాయతీ అభివృద్ధిలో ప్రధాన భూమిక అయిన ఆర్థిక వనరుల కొరకు ఇంటి పన్నులు, ఇతర పన్నులు వసూళ్ళ కొరకు 9 మంది బిల్‌కలెక్టర్‌లు, మరికొంతమంది కార్యాలయ నిర్వహణ



# ఉపాధ్యాయుల బదిలీల్లో అధికారుల చేతివాటం

(మొదటి పేజీ తరువాయి..)

లోకల్‌బాడీ టీచర్లు ఎలా గవర్నమెంట్ కోటాలోకి వచ్చారో తెలపాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయం బయటికి రావడంతో ఉపాధ్యాయ సంఘాలన్నీ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అయితే శనివారం కొత్తగూడెంలోని సింగరేణి హైస్కూల్‌లో జరిగిన ఎస్ఆర్ వెరిఫికేషన్‌కు సదరు ఉపాధ్యాయులు వచ్చి వెరిఫికేషన్ పూర్తి చేసుకోవడం కొసమెరుపుగా చెప్పవచ్చు. డీఈవో కార్యాలయం వేదికగా ఓ సీనియర్ టీచర్స్ యూనియన్ నేత, సీనియర్ పీజీ హెచ్‌ఎంను ఈ బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియకు పరిశీలకుడిగా నియమించడంతో సదరు వ్యక్తి లక్షల్లో ముడుపులు తీసుకొని మరి ఈ దారుణానికి ఒడిగడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అయితే తాజాగా విడుదల చేసిన జాబితాలో సీరియల్ నంబర్ 1,9,12,13,14లో ఉన్న ఎంపీయూపీఎస్ ఉపాధ్యాయులు పూర్తిగా లోక్‌బాడీకి చెందినవారు అయినా కానీ వారిని గౌట్ జాబితాలో ఎలా చేర్చారంటూ ఉపాధ్యాయ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

**– డీఈఓ కార్యాలయం వేదికగా గోల్‌మాల్ ...**

అసలు కథ మొత్తం డీఈవో కార్యాలయం వేదికగానే జరుగుతున్నట్లు అర్ధమవుతోంది. డీఈవో కార్యాలయంలో ఉండి ఓ పీజీ హెచ్‌ఎం చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది. గౌట్ సెక్టార్ వేరు... ఎంపీపీఎస్ సెక్టార్ వేరు అయితే రెండింటిని కలిపి లిస్టు తయారు చేయండి ఏంటి. సెక్టోరియల్ ఆఫీసర్స్, అవినీతి పీజీహెచ్‌ఎంను దీనికి పరిశీలకుడిగా పెట్టడం ఏంటి. గతంలో ఖమ్మం జిల్లాకు ఇంటర్ డిస్ట్రిక్ట్ బదిలీలపై వచ్చారు. అయితే వారు జీరో సర్వీస్ చేసుకొని రావాలి. కానీ సదరు ఉపాధ్యాయులు జీరోసర్వీస్ చేయించుకోకుండా వారు జాయిన్ అయినప్పటి నుంచి సర్వీస్ పెట్టారు. అయినా కానీ వారి పేర్లను కూడా లిస్టులో పెట్టారు. అన్ని సక్రమంగా ఉన్నాయా లేవా అని చూడాల్సిన అధికారులే ఏం పర్వాలేదనన్నట్లు లిస్టును తయారు చేయడం వెనుక లక్షల్లోనే అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని పలువురు ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. జిల్లా విద్యాశాఖాధికారి, ప్రముఖ యూనియన్ కనుసన్నల్లోనే ఇది జరుగుతోందని, జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలకు చెక్ పెట్టాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చూడాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# హైకోర్టును ఆశ్రయించిన ఆదివాసీలు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**

భద్రాచలం ఏపీ ఆర్ జేసీ పిరిధిలోని ఆదివాసీలు గుడిసెలు వేసుకుని 4 నెలలు కావస్తోందని, కొందరు గిరిజనేతరులు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్లాట్లుగా విభజించి రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నారని, అధికారులతో కుమ్మక్కై తప్పుడు పత్రాలను పొంది ప్రభుత్వ భూములకు గండి కొడుతున్నా వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు పత్రాలను రద్దు చేయాలని, ఈ విషయంపై స్థానిక ఉన్నత అధికారులకు తెలంగాణ రాష్ట్ర గోండ్వానా సంక్షేమ పరిషత్ అధ్యక్షులు పాయం సత్యనారాయణ పలుమార్లు ఫిర్యాదు చేయగా వినతిపత్రాలు అందించగా నిమ్మకు నీరెత్తినట్టు అధికారులు ఉండడంపై ఆదివాసీలు హైకోర్టుని ఆశ్రయించడం జరిగిందని ఆదివాసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు యలకం రామకృష్ణ, కాకా సురేష్, అప్క వెంకట్, ఇర్ప వెంకటేశ్వర్లు, పెనుబల్లి రాజు, పుసం భద్రమ్మ, కమల, శ్యామల, సోమమ్మ, సోయం ముత్యాలక్క, తుష్టి కామరాజు, యాప రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య సన్నిధికి పోటెత్తిన భక్తజనం

(మొదటి పేజీ తరువాయి..)

ఉదయాన్నే భద్రాద్రి దేవస్థానానికి చేరుకుని సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, భద్రుని కోవెలలో శ్రీస్వామి వారి పాదాలకు అభిషేకం, నిత్యకళ్యాణం, మూలవరుకుల సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన తదితర పూజా కార్యక్రమాల్లో పాల్గొని శ్రీస్వామి వారి సేవల్లో తరించారు. దేవస్థానం ప్రాంగణంలోని బేడామండపంలో జరిగిన శ్రీసీతారామచంద్రస్వామి వారి నిత్యకళ్యాణం తంతులో అనేక మంది దంపతులు పాల్గొని కళ్యాణాన్ని కన్నులారా వీక్షించి తరించారు. అర్చకస్వాములు ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు వివరించారు. అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు. అదేవిధంగా మరికొంత మంది భక్తులు దేవస్థానంలోని అనుబంధ ఆలయమైన శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీరామరక్షాపూజ, శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి వారికి అభిషేకం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం సూర్యప్రభావాహన సేవ వైభవోపేతంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో సూర్యభగవానున్ని, సంధ్యాదేవీని ఆశీనులను చేసి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. శంఖు, చక్రాలతో సూర్యప్రభావాహనం భక్తులకు దర్శనం ఇచ్చారు.

# ఇంకెన్నాళ్లు ఎదురు చూడాలో..?

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

తాతా ముత్తాతల కాలం నుంచి అవే రోడ్లు, స్థానిక గ్రామస్తులు రహదారి ఏర్పాటు కోసం ఎదురుచూపులే! ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన కూడా సరైన రహదారి కోసం ఐలపూర్ ప్రజలు కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూపులే, ఈ ఏడాది రోడ్డు ఏర్పాటు చేస్తారు. వచ్చే ఏడాది రోడ్డు వేస్తారు. అనే చందంగా ఈ ప్రజలకు పరిస్థితి ఉందనే చెప్పాలి. పూర్తి వివరాల్లోకి వెళితే ములుగు జిల్లాలోని ఏజెన్సీ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు దూరంలో ఉన్నా ఐలపూర్ గ్రామానికి వెళ్లే రహదారి అంతా వర్షాకాలంలో బురదమయమే, బురుద రోడ్డుపై ప్రయాణం సాగించాలంటే నరక ప్రాయంగానే ఉందని చెప్పాలి. సుమారు 6 కిలోమీటర్ పొడవున గల రహదారి బురద ఉండటంతో నడవడానికి ఇబ్బందికరంగా, వాహనదారులుతో పాటుగా టూవీలర్ ప్రయాణం చేసేవారు అయితే ప్రమాదాలకు గురయ్యాల ఉందనే చెప్పాలి. ఇంకా వర్షాకాలం వస్తే వీరి బాధలు అన్ని కావు, వాగులు ఉప్పొంగి రెండు చోట్ల జలదిగ్బంధన అయిరాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టింది. మారుమూల పల్లెలను కూడా అభివృద్ధి పథంలో నడిపించేలా సంక్షేమ పథకాలను అందించింది. అలాంటిది ఈ ఐలపూర్ పల్లెకు వెళ్లే రహదారిని అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా పట్టించుకోకపోవడం విచిత్రంగానే ఉందని చెపాపలి. మారుమూల పల్లెల సైతం చక్కటి రహదారులతో అభివృద్ధి పథంలో పరుగులు తీస్తుంటే, మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నా ఐలపూర్ రహదారిని ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందని చెప్పవచ్చు. రహదారి నుంచి 6 కిలో మీటర్ల రూ.2కోట్లతో రోడ్డు మంజూరైనా అటవీ శాఖ అనుమతులు రాక ఆగిపోయింది.

**అధికారులకు విన్నవించినా ఫలితం శూన్యం**

**పేసా కార్యదర్శి ఆలం నాగేష్**

మా గ్రామానికి సంబంధించిన రహదారి ఏర్పాటు కోసం అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం శూన్యమని స్థానిక పెసా కార్యదర్శి ఆలం నాగేష్ తెలిపారు. మా పంచాయతీలోని ప్రజలందరూ ఇప్పటికైనా రహదారి ఏర్పాటు చేయాలని ముక్తకంఠంతో అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

# అప్రకటిత విద్యుత్ కోతలతో అన్నదాతల గగ్గోలు

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మాత్రం దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు 24గంటల కరెంటు అందిస్తున్న ఘనత మన రాష్ట్రానిదే అని చెప్పుకోవడం మంత్రులు, ఎమ్మెల్యేలు, కింది స్థాయి ప్రజాప్రతినిధులు రైతులకు ఉచిత కరెంటు అందిస్తున్నామని ఊక దంపుడు ముచ్చట్లు చెబుతున్నారే తప్పా పది రోజుల నుంచి కరెంటు తిప్పలు చెబితే మాత్రం ఎవరికి పట్టడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగలా చేసిందని చెప్పడమేమో కాని ప్రభుత్వ విధానాలు, చీడ పీడలు, నకిలీ విత్తనాలు, అప్రకటిత కరెంటు కోతలతో వ్యవసాయం గుదిబండగా మారుతుందన్న అంశాన్ని మాత్రం ఎవరు గమనించకపోవడం గమనార్హం. గత సంవత్సరంతో పాటు ఈ సంవత్సరం కూడా పత్తి, మిర్చి పంటలు వైరస్‌తో నాశనం అయ్యాయి. ఉన్న కొద్ది పాటి పంటలను రక్షించుకోవాలని రైతులు తాపత్రయ పడుతుంటే వారి గోస ఎవరికి కానరావడం లేదు. పంట చేల్లకు నీళ్లు పెట్టాలంటే ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతులు త్రీఫేజ్ కరెంటు కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. గంట గంటకు కరెంటు కట్ కావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంటు విషయమై సంబందిత ట్రాన్స్‌కో అధికారులను అడిగితే పై అధికారుల ఆదేశం మేరకు అంటూ సమాదానం చెబుతున్నారని తమకు మెసేజ్ వస్తేనే త్రీఫేజ్ కరెంటు ఇస్తామని చెప్పడంతో రైతులకు ఏమి అర్థం కావడం లేదు. ఏఇని అడిగితే ఏడి, ఏడిని అడిగితే డిఇ పేరు చెప్పి దాట వేస్తున్నారని రైతులు వాపోతున్నారు. పొద్దంత కట్ చేసి రాత్రి వేళల్లో త్రీఫేజ్ కరెంటు సరఫరా చేస్తున్నారని పలువురు రైతులు తెలిపారు. ఒక పక్క పంటలు దెబ్బతిని పెట్టిన పెట్టుబడులు వస్తాయో రావో అని దయనీయ స్థితిలో ఉంటే ఇప్పుడు కరెంటు కోతలతో నానా అవస్థలు పడుతున్నారన్నారు. రైతుల ఇప్పటికైనా అదికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రైతులకు త్రీ కరెంటును పొద్దంతా సరఫరా చేయాలని కోరుతున్నారు.

# భద్రాద్రిలో పడకేసిన పారిశుద్ధ్యం

(మొదటి పేజీ తరువాయి..)

సంవత్సర కాలంగా భద్రాచలం ప్రధాన కూడలిలో కానీ, కాలనీల్లో కానీ పర్యవేక్షించిన దాఖలాలు లేవు. జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు పర్యవేక్షించినప్పుడు మాత్రమే వారి వెంట పట్టణంలో తిరుగుతారు. తరువాత ఎక్కడ ఈయన కనిపించిన దాఖలాలు లేవని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనితో తాత్కాలిక ఉద్యోగులు ఇష్టారాజ్యంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రజాసంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అనేక చోట్ల నుండి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు దేవాలయ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య లోపంతో విషవాయువులు వెద జల్లుతున్నాయని, పందులు తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పట్టణంలోని సత్రాలలో సేద తిరుతుంటారు. మురుకు కాలువల నిల్వ వలన దోమలు స్వైర విహారం చేస్తూ రాత్రుళ్ళు



నిద్ర లేకుండా చేస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు.

**–మేస్త్రీ కరుణిస్తేనే పారిశుద్ధ్యం ..**

భద్రాచలంలో ఏ కాలనీలో చూసినా డ్రైనేజీలు దుర్వాసనతో బురదమయంగా మారి పందులు తిరుగుతూ, దోమలతో విషజ్వరాల భారిన పడుతున్నామని, మా వీధి వద్ద మురికి కాలువను శుభ్రం చేయమని పంచాయతీ తాత్కాలిక ఉద్యోగులు అయిన మేస్త్రీని వేడుకుంటే మాకేమిటి లాభం .. మమ్మల్ని చూసుకోండి .. మీ రోడ్లు, మురికి కాలువలు శుభ్రం చేస్తాం అని బహిరంగంగానే సమాధానమిస్తున్నారని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇటువంటి చర్యలకు పూనుకుంటున్న సిబ్బందిపై చర్యలు తీసుకుంటూ పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించే విదంగా పర్యవేక్షించాల్సిన గ్రామపంచాయతీ కార్యదర్శి ఎప్పుడు ఫోన్ చేసినా కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయంలో ఉన్నానని, ఇప్పుడు రావడం కుదరదని సమాధానం చెప్తున్నారని సదరు కాలనీ వాసులు వాపోతున్నారు.

**–బాలికోన్నత పాఠశాలలో రహదారిపై ప్రవహరిస్తున్న మురికినీరు**

గ్రామపంచాయతీకి కూసమెత్తు దూరంలో ఉన్న బాలికోన్నత పాఠశాలకు వెళ్ళే మార్గమధ్యలో ఉన్న మురుగు కాలువలు సుమారు 3 నెలల నుండి కాలువలలో పూడిక తీయకపోవడంతో మురుగునీరు దుర్వాసన వెదజల్లుతూ రోడ్డుపై ప్రవహించడంతో అట్టి మురికి నీటిలో నడుచుకుంటూ బాలికలు పాఠశాలకు చేరుకుంటున్నారు. కాలువలు నిండి మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు పెరిగి రాత్రుళ్ళు నిద్రలేకుండా చేస్తున్నాయని, దుర్వాసన భరించలేక పోతున్నామని ఆ వీధిలో ఉంటున్న మహిళలు ఎన్నిసార్లు పంచాయతీకి ఫిర్యాదు చేసినా పట్టించుకున్న నాధుడే లేదని, మా సమస్య ఎవరికి చెప్పుకోవాలని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల విద్యార్థినిలు, బాలికల వసతిగృహంలోని విద్యార్థినిలు ఈ దుర్వాసనతో కూడిన మురికి నీటిలో నడవడం వలన విషజ్వరాల భారిన పడుతున్నామని, దుర్వాసనకు వాంతులకు గురవుతున్నామని ఆందోళన చెందుతున్నారు. ఈ ఒక్క వీధిలోనే కాకుండా భద్రాచలంలోని అనేక కాలనీల్లో ఏ వీధిలో మురికి కాలువలు చూసినా పిచ్చిమొక్కలు పెరిగి మురికి నీరు ప్రవాహం ఆగిపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి. పంచాయతీ కార్యాలయం సమీపంలోనే ఉన్న వీధుల పరిస్థితి ఈ విధంగా ఉంటే శివారు కాలనీల్లో ఉన్న వీధుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

**–సమస్యలపై కార్యాలయానికి వెళ్ళిన ప్రజలకు కార్యదర్శి దర్శనమే కరువు ..**

గ్రామపంచాయతీల్లో పారిశుధ్యం, ఇంటి పన్నులు, వీధిలైట్లు, రహదారుల నిర్మాణాలు, పెన్షన్‌ల మంజూరు వంటి వివిధ రకాల ప్రజాసమస్యలపై విన్నవించుకోవడానికి నిత్యం అనేకమంది మహిళలు, వృద్ధులు, గ్రామపంచాయతీ కార్యాలయానికి కార్యదర్శికి తమ వినతిపత్రాలు సమర్పిస్తుంటారు. అట్టి వినతిపత్రాల పట్ల విధేయతగా మెలుగుతూ .. పరిష్కరించాల్సిన కార్యదర్శి గత కొంతకాలంగా ఏ ఒక్కరికి అందుబాటులో లేకుండా పోవడం పట్టణ ప్రజలను నిరాశకు గురి చేస్తుంది. ప్రజాప్రతినిధులు ఎవరైనా కార్యదర్శికి ఫోన్ చేసి కార్యాలయం లేరు ఎక్కడికి వెళ్ళారు అని అడిగితే .. ఎప్పుడూ ఒక్కటే సమాధానం .. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్నాను ... మీతో తరువాత మాట్లాడుతా ... అని ఫోన్ కట్ చేస్తారు. దీనితో అనేక మంది ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, ఈయన ప్రవర్తనపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షుడిగా జగన్నాదం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షుడిగా లింగాల జగన్నాదంను నియమిస్తూ ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేశారు. శనివారం ఈ మేరకు సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లింగాల జగన్నాదంను ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలొగాకసంలో పనిచేసి సంఘం గెలుపుకు విశేషకృషి చేసినప్పటికీ సంఘంలో సరైన గౌరవం దక్కక ఐఎన్‌టీయూసీలో చేరినట్లు తెలిపారు. ఇల్లెందు ఏరియా సింగరేణి ప్రాంతంలో ఐఎన్‌టయూసీ బలోపేతానికి లింగాల జగన్నాదం కృషి చేస్తారన్న నమ్మకంతో సంఘం నాయకులు, కార్మికులతో ఈ నెల 19 చర్చించి లింగాల జగన్నాదంను నియమించినట్లు తెలిపారు. సంఘం ఆదేశాలు, నిబంధనల మేరకు సంఘం పురోభివృద్ధికి పాటుపడాలని రానున్న సింగరేణి, సాధారణ ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. అంతే కాకుండా ఏరియాలోని అన్ని విభాగాల్లో తిరుగుతూ కార్మికుల సమస్యలపై గళమెత్తాలని, అన్ని విభాగాల్లో కొత్తకమిటీలను ఏర్పాటు చేసి అందరినీ కలుపుకుపోవాలని తెలిపారు. ఈ సందర్భంగా లింగాల జగన్నాదం మాట్లాడుతూ ఐఎన్‌టీయూసీ నాయకులు నమ్మకంతో నాకు ఇచ్చిన పదవికి పూర్తి న్యాయం చేస్తానని రానున్న రోజుల్లో సంఘంను బలోపేతం చేయడమే కాకుండా కాంగ్రెస్ నాయకుల సహకారంతో సంఘాన్ని గెలిపించుకు తీరుతామన్నారు. ఎటువంటి గ్రూపు రాజకీయాలకు ఆస్కారం ఇవ్వకుండా అందరిని కలుపుకుని ముందుకు పోతామని అందరి సలహాలు సూచనలను తూచా తప్పకుండా పాటిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ త్యాగరాజన్, సెంట్రల్ కమిటీ సభ్యులు శంకర్‌నాయక్, అన్వర్, నాగభూషణం, బాలకృష్ణ, ఆదినారాయణ, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## త్రిఫేస్ కరెంట్ అందించాలని రైతుల నిరసన



బూర్గంపహాడ్ ప్రభాతవార్త: మండల పరిధిలోని అంజనాపురం రైతులు పొలాలకు త్రీఫేస్ కరెంటు అందించడం లేదని రైతులు మొరంపల్లి బంజార సబ్స్టేషన్ ముందు శనివారం నిరసన చేపట్టారు. త్రీఫేస్ కరెంటు రాక పొలాలు ఎండిపోతున్నాయని, ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించే వరకు నిరసన విరమించేది లేదని తేల్చి చెప్పడంతో ఏఈ ఉమామహేశ్వరరావుకి సమాచారం అందించడంతో రైతుల వద్దకు చేరుకుని రైతుల సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు.

## లతీఫ్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న మదన్‌లాల్



వైరా, జనవరి28,ప్రభాతవార్త: వైరాకి చెందిన మాజీ మత్స్య సహకార సొసైటీ అధ్యక్షులు షేక్ లతీఫ్ అనారోగ్యంతో ఖమ్మంలోని శ్రీకృష్ణ హస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ హాస్పిటల్‌కి వెళ్లి లతీఫ్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులతో బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ లతీఫ్‌కు మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు. అనంతరం లతీఫ్ భార్య, కుమార్తెలను మదన్‌లాల్ పరామర్శించి అధైర్యపడవద్దని చెప్పి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తనకు ఫోన్ చేయాలని వాళ్ళకి ధైర్యం చెప్పారు.

# సంక్షేమ పథకాల లబ్దిదారులే సీఎం కేసీఆర్‌కు శ్రీరామ రక్ష

## సీఎం రిలీఫ్, కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే



సత్తుపల్లి, జనవరి 25, ప్రభాతవార్త: దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని పథకాలు పొందే లబ్దిదారులే భవిష్యత్‌లో సీఎం కేసీఆర్‌కు శ్రీరామ రక్షలా అండగా నిలవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి, పెనుబల్లి మండలాలకు చెందిన 119 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 89,56,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, 49 మంది మహిళా లబ్దిదారులకు రూ. 49 లక్షల పైగా పేదింటి ఆడ పడుచులకు పెళ్లి కానుకగా చెక్కులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో మంజూరు కానటువంటి ముఖ్యమంత్రి సహాయ నిధి మరియు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబాకర్ పథకాలను సత్తుపల్లి నియోజకవర్గంలోనే 11 వేల మందికి పైగా కళ్యాణ లక్ష్మీ మరియు షాదీముబారక్ పథకం కింద చెక్కులు పంపిణీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి లబ్దిదారుడు దరఖాస్తులను క్యాంపు కార్యాలయంలో అందించి వెళ్తుంటారని, లబ్దిదారులకు ఈ పథకాలు మంజూరు చేయించడంలో తాను ఆయా మంత్రుల వద్దకు తిరుగుతూ మంజూరు చేయించే విధంగా ఎంతో కృషి చేసి తీసుకురావడం జరుగుతుందని వివరించారు. పేదింటి ఆడ పిల్లల పెళ్లికానుకగా మంజూరైన చెక్కులతో పాటు స్వయంగా సొంత ఖర్చులతో ఆడ పడుచులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర చీరలను బహుకరించడం జరిగింది. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గత అభివృద్ధిని ప్రజలు అంచనా వేసుకొని చూడాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలను పక్క రాష్ట్రాలైన కర్నాటక, మహారాష్ట్ర వరిస్రాలకు చెందినటువంటి ప్రజా ప్రతినిధులు, ప్రజలు మా రాష్ట్రాలలో అమలు చేయాలని ప్రభుత్వాలను నిలదీస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలోనే ఆదర్శవంతంగా ఉన్న పథకాలు పొందుతున్న లబ్దిదారులు ప్రజల కోసం పనిచేసే సీఎం కేసీఆర్‌ను ఆరాధ్య దైవంగా గుర్తించి భవిష్యత్‌లో అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, తహసీల్దార్ టి. శ్రీనివాసరావు, ఆర్ఐ నరేష్, ఏసీపీ ఎన్. వెంకటేష్, సత్తుపల్లి, టౌన్, రూరల్ సీఐలు టి. కరుణాకర్, సీహెచ్. హనోక్, సొసైటీ చైర్మన్‌లు మందపాటి వెంకటరెడ్డి, చల్లగుండ్ల కృష్ణయ్య, సీహెచ్. కృష్ణమూర్తి, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, సర్పంచ్‌లు మందపాటి శ్రీనివాసరెడ్డి, పాకాల శ్రీనివాసరావు, దేశిరెడ్డి రంగారెడ్డి, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, షేక్. చాంద్‌పాషా, అనీల్, రఘు, మల్లూరు పద్మావతి, బీఆర్‌ఎస్ పట్టణ అ ధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, అధికారులు,అనధికారులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### కోడి పందాల స్థావరంపై పోలీస్ దాడులు

అశ్వారావుపేట రూరల్, జనవరి 28 ప్రభాతవార్త: మండల పరిధిలోని కన్నాయిగూడెం గ్రామ శివారులో కోడిపందాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీస్‌లు దాడులు జరిపారు. గ్రామ సమీపంలో అక్రమంగా కోడిపందాలు నిర్వహిస్తుండగా ఎస్ఐ రాజేష్ కుమార్ తన సిబ్బందితో దాడులు నిర్వహించి కోడిపందాలు నిర్వహిస్తున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. అదే విధంగా మూడు కోడిపుంజులు, రూ.1,63,960ల నగదు, కార్లు 2, ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### మొండికుంటలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటుచేస్తాం : డీఎస్పీ



అశ్వాపురం,జనవరి28,ప్రభాతవార్త: మొండికుంటలో జరుగుతున్న వరుస దొంగతనాల నేపథ్యంలో గ్రామంలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేస్తామని మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాఘవేంద్రరావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అధ్యక్షతన ప్రజలకు ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా వుండాలని,గ్రామంలోని ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటిని నిత్యం పర్యవేక్షించాలని,అనుమానిత వ్యక్తులు గ్రామంలో సంచరించినపుడు వెంటనే 100కాల్ చేయాలని,పోలీసులు ప్రతిరోజు రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవగాహనా సదస్సులో ఎంపీటీసీ కమటం నరేష్,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,అశ్వాపురం సీఐ సీహెచ్ శ్రీనివాస్,ఎస్సై సముద్రాల జితేందర్,పోలీసు సిబ్బంది గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

### హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న 7 ఇసుక లారీలు పట్టివేత



నేలకొండపల్లి, జనవరి 28 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి హైదరాబాద్‌కు వయా నేలకొండపల్లి మండలం నుంచి అక్రమంగా తరలిస్తున్న 7 ఇసుక లారీలను శనివారం తెల్లవారు జామున చెరువుమాధారం క్రాస్‌రోడ్ వద్ద నేలకొండపల్లి ఎస్సై జి.స్రవంతి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, మైనింగ్ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక దాడి చేసి పట్టుకున్నారు. పట్టుబడిన ఇసుక లారీలను స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. నేలకొండపల్లి పోలీసులు విచారణ జరుపుతున్నారు.

### రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గ్రామీణ వైద్యునికి ఘన నివాళి



టేకులపల్లి, ప్రభాతవార్త: ములకలపల్లి మండలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గ్రామీణ వైద్యుడు లక్కిశెట్టి శ్రీనివాసరావుకు టేకులపల్లి గ్రామీణ వైద్యులు ఘనంగా నివాళులర్పించారు. టేకులపల్లి మండలంలోని గంగారం గ్రామానికి చెందిన శ్రీనివాసరావు అనేక సంవత్సరాల నుండి వైద్యం చేస్తూ ప్రజలకు అండగా ఉన్నాడని ఆయన మృతి చెందడం బాధకరమని గ్రామీణ వైద్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఘన నివాళులర్పించిన వారిలో టేకులపల్లి మండల గ్రామీణ వైద్యుల సహాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు నటరాజ్,పాషా, సంఘ సభ్యులు బలరాముడు, పాషా, శ్యామ్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, రాజేశ్వరరావు, శ్రీరామ్, సత్యనారాయణ, మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

# గౌడల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి



**చర్ల ప్రభాతవార్త:**
చర్ల మండలంలోని గీతకార్మికులైన గౌడలని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంద పార్టీ నాయకత్వం కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ.. కళ్ళు గీత కార్మిక సొసైటీల్లో గీత కార్మికులైన గౌడలకు స్థానం కల్పించి సభ్యత్వం ఇవ్వాలని అన్నారు. ఏజెన్సీలోని గౌడలకు ప్రభుత్వం ప్రమాద భీమా సౌకర్యం రూ.8లక్షలు ఇవ్వాలని, వీరికి ప్రత్యేక సొసైటీని ఏర్పాటు చెయ్యాలని కోరారు. సంక్షేమంలో భాగంగా వీరికి ఉచిత రుణాలను మంజూరి చేయ్యాలని, బ్రతుకు దెరువుకై పొట్ట చేతబట్టుకొని ఈ ప్రాంతానికి వచ్చిన గీత కార్మికులైన గౌడలను వలస కార్మికులని చిన్నచూపు చూడటం ప్రభుత్వానికి సరికాదని అన్నారు. వీరు ఈ ప్రాంతంలోనే తరాతరాలుగా జీవనం కొనసాగిస్తున్నారని ఇక్కడి ప్రజలతో మమేకమై ఉన్నారని వీరి పిల్లల చదువులు వృత్తి అంతా ఇక్కడే కొనసాగుతుందని అన్నారు. తాళ్లు ఎక్కిన క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబం నిస్సాహాయ స్థితిలోకి నెట్టవేయబడుతుందని దిక్కులేని కుటుంబంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గౌడల సంక్షేమంపై తప్పకుండా దృష్టి సారించాలని అన్నారు. తాడి చెట్లు పెంపకంకు ప్రభుత్వం 5 ఎకరాల భూమిని కేటాయించాలని అన్నారు. వీరిలోని అర్హులైన పేదవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరి చెయ్యాలని అన్నారు. ఏజెన్సీలోని గౌడలు అందరూ ఐక్యం అవ్వాలని తమ హక్కులకోసం, సంక్షేమం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు మునిగాల శివ, చల్లా బాలు, వీరన్న, గోపాల్ పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మవారి దేవాలయ చైర్మన్ పై చర్యలు తీసుకోవాలి



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**
దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలిసి ఉన్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర సందర్భంగా జాతర ఆహ్వాన పత్రికలలో క్రిస్టియన్ మతానికి చెందిన ఫోటోలు ముద్రించిన దుమ్ముగూడెం ముత్యాలమ్మ దేవాస్థానం కమిటీ చైర్మన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత హిందు మళనాడు, వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకట రాజు డిమాండ్ చేశారు. ఆ సంఘ సమావేశం, హిందు సంఘ సమావేశం శనివారం సీతారామపురంలో జరిగింది. వెంకటరాజు మాట్లాడుతూ.. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా అమ్మవారి జాతర పత్రికల్లో క్రిస్టియన్ బొమ్మలను ముద్రించడం అన్యాయమని ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం కీర్తిని దిగజార్చే విధంగా అన్య మతానికి చెందిన క్రిస్టియన్ బొమ్మలను ముద్రించడం దారుణమని ఆయన ఖండించారు. అన్యమాత ప్రచారానికి దేవాస్థానం ఆహ్వాన పత్రికలో క్రిస్టియన్ ఫోటోలు ముద్రించినందుకు దేవస్థానం చైర్మన్ చుక్క గణేష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా దేవస్థానం కమిటీ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందు సంఘం నాయకులు తోట అంజిబాబు, రవణమ్మ, నర్సింహా, లక్ష్మయ్య, తాతరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయాన్ని ఆరికట్టాలని సబ్ స్టేషన్ ముట్టడి



**చర్ల ప్రభాతవార్త:**
రైతుల వ్యవసాయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ కోతల్లో అంతరాయం లేకుండా చూడాలని రైతుల నేతృత్వంలో అఖిలపక్షం నాయకులు చర్ల, భద్రాచలం ప్రధాన రహదారిపై రోస్తోరోకో నిర్వహించారు. మిరప పంటకు సకాలంలో నీరు అందక పోవడంతో పంటలకు తెగుళ్ల సోకుతూన్నాయని, దీని వల్ల తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని అన్నారు. అరుగాలం కష్టపడి రూ.లక్షలు పెట్టుబడి పెట్టామని పంట చేతికి వచ్చిన తరుణంలో ఇలా విద్యుత్ అంతరాయం కలగటం విద్యుత్ శాఖ అధికారులపై మండిపడ్డారు. అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్‌కి చేరుకుని కార్యాలయానికి తాళం వెయ్యబోయారు. ఈ సమయంలో అక్కడకు చేరుకున్న విద్యుత్ శాఖ ఏడి అందోళన కారులతో చర్చించారు. ప్రస్తుతం విద్యుత్‌లో అంతరాయం ఉన్నమాట వాస్తవమే అని విద్యుత్ వినియోగం ఎక్కువ అవటంతో ఇలా అంతరాయం కలుగుతుందని అన్నారు. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో అందోళన విరమించారు. రాస్తోరోకో సమయంలో పోలీసులకు అఖిలపక్ష నాయకులకు స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు నల్లపు దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు అలవాల బాలు, పండు, ఆవుల పుల్లారావు, సిపిఐ నాయకులు అడ్డగర్ల తాతాజీ, ఎంఎల్ నాయకులు కొండా చరణ్, లంకా వెంకట్, టిడిపి నాయకులు కొత్తపల్లి రామాంజనేయులు, రైతులు లంకరాజు, కొత్తపల్లి సత్తిబాబు, అడబాల సురేస్, సుందరి పెద్దిరాజు, అడబాల నాని, అక్కిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలకు అండగా పోలీసులు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**
ఏజెన్సీలోని ఆదివాసీలకు అండగా పోలీసులు ఎల్లప్పుడు ఉంటారని ఆదివాసీ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనలో పోలీసులు ఆదివాసీ గ్రామ ప్రజలకు అండగా ఉంటామని దుమ్ముగూడెం సిఐ దోమల రమేష్, సిఆర్‌పిఎఫ్ 141 బెటాలియన్ 'ఏ' కంపెనీ అసిస్టెంట్ కమెడెంట్ రేవతిలు అన్నారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దున ఉన్న గోత్తికోయ గ్రామమైన సిరిగుండం గ్రామంలో సివిక్ యాక్షన్ ప్రొగ్రాంలో భాగంగా ఆ గ్రామంలో ఉన్న ప్రజలకు సోలర్ విద్యుత్ ద్వీపలను, చీరలు, బెడ్ షీట్లు, టీషర్ట్లు, దోమతేరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంఘ విద్రోహ శత్రులకు దూరంగా ఉండాలని ఏటువంటి ఆపాద వచ్చిన పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పోలీసులు 141 ఏ బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**చర్ల, ప్రభాతవార్త :**
చర్ల మండలంలో ఇటీవల అనారోగ్యంకు గురై చికిత్స పొంది కోలుకున్న నిరుపేద కుటుంబాలకు పినపాక శాసనసభ్యులు, ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కుల పంపిణీ గన్నవరం గ్రామంలో మచ్చ కమలమ్మకు రూ.34వేలు చెక్కు, ఆర్ కొత్తగూడెం గ్రామంలో సిహెచ్ రాజబాబుకు రూ.54వేలు చెక్కులను చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు, సత్యనారాయణపురం పీఏసీఎస్ చైర్మన్ వాసురాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అయినవోలు పవన్‌కుమార్, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాసరెడ్డి, మండల సహాయ కార్యదర్శి ఆలం ఈశ్వర్, యుత్ అధ్యక్షుడు కాకి అనిల్, గ్రామ పెద్దలు కుంజా ముసలయ్య, గట్టుపల్లి పుల్లయ్య, పార్టీ సీనియర్ నాయకులు ఎస్‌డి.అజీజ్, దొడ్డి తాతారావు, జోగిరాజు, గోర్ల రాజబాబు, ఏనుటి జనార్ధన్, తూర్రం రవి, ఇర్ప సూరిబాబు, కల్లూరి శ్రీను, ముప్పిడి సోమరాజు, వేములవాడ కృష్ణార్జున్, పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి పంజా రాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్న అరుణాచల క్షేత్ర నిర్వహకులు వితరణ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**
మూత్ర పిండల సంబంధిత వ్యాధితో బాధ పడుతున్న ఒక నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తికి నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్నఅరుణాచలం వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో రూ.10వేల శనివారం ఆ కుటుంబానికి అందించారు. ముసలిమడుగు గ్రామానికి చెందిన నర్సింహారావు అనే వ్యక్తి మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ.. ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన నర్సింహారావుకు చికిత్సలు నిర్వహించేటందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారనే సమాచారంతో శివనాగస్వామి దాతల సహాకారంతో రూ.10వేలు వారి కుటుంబానికి అందించారు.




## నిత్యాన్నదానానికి విరాళం



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాకు గోరంట్లకు చెందిన ఠాగూర్ రామ్‌కిషన్‌సింగ్, లక్ష్మీదేవీ దంపతులు రూ.1,00,000లను విరాళం అందజేశారు. శనివారం శ్రీస్వామి వారి దర్శనానికి విచ్చేసిన వీరు దర్శనానంతరం ఈ విరాళంను అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## పాస్పేట్ కరిగించే బాక్టీరియాపై రైతులకు అవగాహన



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
ఇరవెండి గ్రామంలో ప్రకాశ్ అనే రైతు వరి పొలంలో మణుగూరు ఏడీఏ బి.తాతారావు పాస్పేట్ కరిగించే బాక్టీరియా మీద (పీఎస్‌బీ) మీద డెమో నిర్వహించి దాని యొక్క ఉపయోగాన్ని వివరించారు. భూమిలో వృధ్ధాగా పడివున్న భూసారాన్ని కరిగించి మొక్కకు అందుబాటలో తెస్తుందని, సూక్ష్మ పోషకాలు మొక్కలకు అందుబాటులోకి వస్తాయని, భూసార ఎరువుల మోతాదును సగానికి తగ్గించవచ్చునని, నేల యొక్క సారవంతం పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వల్లూరిపల్లి వంశీకృష్ణ, సర్పంచ్ లక్ష్మి, మాడపాటి ప్రకాష్, ఏఈవో రవితేజారెడ్డి, ఆత్మ బిటీఎం ఎం.రవికుమార్, తాళ్ళూరి రాధాకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై వాలంటీర్లకు అవగాహన



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్ మండలం ఇరవెండి గ్రామంలో చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం వారి ఆధ్వర్యంలో ఉన్న వాలంటీర్‌లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్కర్ బి.జరీనా మాట్లాడుతూ .. హెచ్‌ఐవీ ఎలా వస్తుంది .. హెచ్‌ఐవీ ఎలా రాదు .. వ్యాధి లక్షణాలు, ట్రీట్మెంట్, హెచ్‌ఐవీ, ఎయిడ్స్, సుఖవ్యాధులు, క్షయవ్యాధులపై యువత అవగాహన కలిగి ఉండాలని, హెచ్‌ఐవీ సోకిన వారిపై వివక్షత చూపకూడదని, వాలంటీర్లు గ్రామంలో వాళ్ల విధులు, బాధ్యతలపై శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్‌లు యూత్ లీడర్ జోగారావు, వాలంటీర్లు, యువత తదితరులు పాల్గొన్నారు.

**–ముత్యాలమ్మ గుడిపత్రికలో అన్యమాత ప్రచారం దారుణం**

**దుమ్ముగూడెం:** గ్రామంలో ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఆహ్వాన పత్రికలో క్రిస్టియన్ మాతనికి చెందిన చిత్రంను ముద్రించడం పట్ల తిరుమల తిరుపతి దేవస్థానములు హిందు ధర్మ ప్రచార పరిషత్ దుమ్ముగూడెం మండల ధర్మచార్య పిలక నాగేందర్‌రెడ్డి ఖండించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆహ్వాన పత్రికలో ఏసుక్రీస్తు బొమ్మను ముద్రించిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# దళితబంధుతో వేలాది కుటుంబాలకు భరోసా: లింగాల

## దేశం మొత్తం రాష్ట్రం వైపు చూస్తుంది





చింతకాని, జనవరి 28, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళితబంధు పథకంతో వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగిందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలో దళజత బంధు లబ్దిదారులతో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన ప్రతినిధులకు ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మీడియా ప్రతినిధులతో పాటుగా కలియతిరిగి లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి వారు ఏర్పాటు చేసుకున్న యూనిట్లను పరిశీలించి దాని వల్ల పొందుతున్న ఆదాయం వివరాలను అడిగి తెలుసుకున్నారు. దళితబంధు అమలు చేయక ముందు అమలు తర్వాత వారి ఆర్థిక పరిస్థితుల్లో మార్పును అడిగి తెలుసుకున్నారు. అయితే దళిత బంధు పథకం నిజంగా తమ కుటుంబాల్లో వెలుగులు నింపిందని గతంలో ఇంటోలన కుటుంబ పోషణ కోసం అనేక రకాల కూలీ పనులు చేసుకొని బతికే వాళ్ళమని ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన దళిత బంధు ఆర్థిక భరోసాతో తమ కాళ్ళ మీద తాము సంతోషంగా బతుకుతున్నామని తెలిపారు. ఎప్పుడు కేసీఆర్‌కి మద్దతుగా ఉంటామని, వారికి ఋణపడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా లింగాల కమల్‌రాజ్ మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ నాయకుడు దళితుల అభ్యున్నతికి ఆలోచన చేయలేదని తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల విషయంలో యావత్ దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తుందని దేశ ప్రజలందరూ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. మళ్ళీ వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీదే అధికారం అని స్పష్టం చేశారు. దేశ రాజకీయాల్లో కూడా కేసీఆర్ పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. మండలంలో ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు అందించాలని లబ్ధిపొందిన వారు అంత తమ కాళ్ళపై నిలబడి సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఆటో డ్రైవర్లకు మేఘశ్రీ హెల్త్ కార్డులు పంపిణీ



బోనకల్, జనవరి 28, ప్రభాతవార్త :

మండలంలోని 180మంది ఆటో డ్రైవర్లకు మేఘశ్రీ హాస్పిటల్ రూపొందించిన హెల్త్ కార్డులను బత్తినేఐన ఛారిట్రబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్‌కుమార్, మేఘశ్రీ హాస్పిటల్ ప్రముఖ జనరల్ వైద్యులు టీ పవన్‌కుమార్‌తో కలిసి ఆటో డ్రైవర్లకు శనివారం అందజేశారు. గత రెండేళ్ళుగా మండల కేంద్రంలో బీపీ షుగర్ ప్రత్యేక క్యాంపును నిర్వహిస్తూ వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఆటో డ్రైవర్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని దృక్పథంతో ట్రస్ట్ సౌజన్యంతో రూ. 499లు విలువ చేసి మేఘశ్రీ హెల్త్ కార్డును ఉచితంగా అందజేశామన్నారు. మండలంలోని ప్రతి ఆటో డ్రైవర్ ఈ హెల్త్ కార్డును పొంది సద్వినియోగం చర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు ఆకెన పవన్, యంగల గిరి, ఆటో డ్రైవర్లు భూషణం, రాంబాబు, రామారావు, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతిలో ఘనంగా రథసప్తమి వేడుకలు



సత్తుపల్లి, జనవరి 28, ప్రభాతవార్త:

పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో సూర్య భగవానుడి జన్మదినమైన రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్‌పసుపులేటి నాగేశ్వరరావు విద్యార్థులకు సూర్య నమస్కారాలు ఏవిధంగా చేయాలని చేయడం వల్ల కలిగే ఫలితాలను సూర్యభగవానుడి యొక్క విశిష్టతను తెలియజేశారు. సూర్యుడు భూమి కంటే 100 రెట్లు గల వెలుగునిచ్చే దేవుడని, తేజో సంపన్నుడని, అపార శక్తి వంతుడని ఆరోగ్య ప్రధాత అని తెలియజేశారు. ఉదయాన్నే సూర్య నమస్కారాలు చేయాలని, యోగాలో అత్యంత ప్రాచుర్యం పొందిన ఆసనాల్లో సూర్య నమస్కారం ప్రాముఖ్యమైందని యోగా గురువు రత్నాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## డా. మట్టా దయానంద్‌కు అస్వస్థత



సత్తుపల్లి, జనవరి 28, ప్రభాతవార్త:

ఖమ్మంజిల్లా సీనియర్ నాయకులు, సత్తుపల్లికి చెందిన ప్రముఖ వైద్యులు డా. మట్టా దయానంద్ లంకా సాగర్‌లో జరుగుతున్న ఓ ప్రోగ్రామ్‌కు హాజరవగా, తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అభిమానులు వెంటనే సత్తుపల్లిలోని జూపల్లి సీతారామ హాస్పిటల్‌కు తీసుకొచ్చి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదబాదులోని ప్రముఖ వైద్యశాలకు తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. ఆయన అభిమానులు అందించిన సమాచారం మేరకు ఐసీయూలో పెట్టి ఆయనకు ప్రముఖ వైద్యులచే చికిత్స అందిస్తున్నట్లు మట్టా యువసేన బృంధం సభ్యులు, అభిమానులు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిపారు.

## అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



కామేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సీఐటీయు ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు సమస్యలను పరిష్కరించాలని శనివారం విన్నంచారు. వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని, ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. 4వ, లేబర్ కోర్ట్‌ని రద్దు చేయాలని, ఐసీడీఎస్‌లో బడ్జెట్‌ను పెంచాలని, ఐసీడీఎస్‌కు నష్టం కలిగించే నూతన జాతీయ చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లించాలని కోరారు. వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలని, అంగన్వాడీలకు పెన్షన్, విఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని, మినీ టీచర్లను మెయిన్ టీచర్‌గా గుర్తించాలి. 2017 నుండి టీఏ, డీఏల బకాయిలు చెల్లించాలని, ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలు పెంచాలని కోరారు. అంగన్వాడీ ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, మెడికల్ సెలవులు వేతనంతో కూడిన ఇవ్వాలని, జీవో నెంబర్ 14,19,8ని వెంటనే సవరించాలని, ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌ని రద్దు చేయాలని, కేవలం పోషణ ట్రాకర్ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కామేపల్లి ప్రాజెక్టు అధ్యక్షురాలు దుగ్గి పాపారాణి, సీఐటీయు మండల కార్యదర్శి ఉప్పతల వెంకన్న, వి సరిత, ఎల్ సుజాత, అరుణ, నాగలక్ష్మీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బిషప్‌లను ఘనంగా సత్కరించిన సర్పంచ్ లూసీ

కామేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:



అమెరికా దేశానికి చెందిన బిషప్‌లు స్మిత్, స్కేట్ కామేపల్లి మండలంలోని ఇమ్మానేయులు ప్రార్థన మందిరాన్ని శనివారం సందర్శించారు. సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో బిషప్‌లు స్మిత్, స్కేట్ ప్రభు బోధనలు వివరించి క్రైస్తవసోదరులను చైతన్య పరిచారు.

## జమాలపురంలో లింగాల ప్రత్యేక పూజలు





ఎర్రుపాలెం, జనవరి 28, ప్రభాతవార్త :

చింతకాని మండలంలో దళిత బంధు పూర్తిస్థాయిలో విజయవంతమైన సందర్భంగా దళజతబంధు లబ్దిదారులతో ఖమ్మం నుండి ప్రత్యేక బస్సులో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు జమలాపురం చేరుకొని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చావా రామకృష్ణ, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు, జమలాపుఉరం సర్పంచ్ మూల్పూరి స్వప్న, ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రామకోటయ్య, ఎంపీటీసీలు సంక్రాంతి కృష్ణారావు, నక్కుర్తి కిషోర్, శ్రీకాంత్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కొండుపాటి సాంబశివరావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్‌కు రూ.5 వేలు వితరణ చేసిన ఉప సర్పంచ్

సత్తుపల్లి, జనవరి 25, ప్రభాతవార్త:



సత్తుపల్లి మండలం, సధాశివునిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో క్రీడల నిర్వహణకు గాను ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు రూ. 5 వేలను హెడ్ మాస్టర్ మట్టా అజయ్ కుమార్‌కు అందజేశారు. జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థినీ, విద్యార్థులక వివిధ క్రీడలు నిర్వహించారు. క్రీడలలో గెలుపొందిన విజేతలకు 300 ప్రైజ్‌లను స్థానిక సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావుల చేతుల మీదుగా అందజేశారు. మట్టా సూర్యకళ రూ. 2116, సీసం సాంబశివరావు రూ. 500, ఎం. వీర వెంకటరెడ్డి రూ. 500 చొప్పున హెడ్ మాస్టర్ అజయ్ కుమార్‌కు విరాళంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ రోశయ్య, ఆళ్ల రమేష్, సిబ్బంది ఆర్‌కే. రెడ్డి, మాధవరావు, నర్సయ్య, శ్రీదేవి, శ్రీ కుమారి, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




# సినీ నటి జమునకు ఘన నివాళి

కొత్తగూడెం టౌన్, జనవరి 28 - (ప్రభాతవార్త):



ప్రముఖ సినీ నటి, ప్రజానాట్యమండలి కళాకారిణి జమున హైదరాబాద్‌లో శుక్రవారం మృతి చెందారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆమెకు ఘన నివాళులర్పించారు. ప్రజా నాట్యమండలి అధ్యక్షుడు సురేందర్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో వేముల కొండల్‌రావు, రామదాసు, సురేందర్, కాటూరి రాము, జోగా శ్రీను, సత్యం, వెంకటలక్ష్మీ, మేదిని లక్ష్మీలు పాల్గొన్నారు.

# ఎస్‌సీసీడబ్ల్యూయూ మహాసభను జయప్రదం చేయండి

కొత్తగూడెం టౌన్, జనవరి 28 - (ప్రభాతవార్త):




ఈ నెల 29వ తేదీన కొత్తగూడెంలోని గణేష్ టెంపుల్ ఉర్దూమర్ షాదీఖానా భవన్‌లో జరిగే సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఏడవ మహాసభను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, ఎస్‌సీసీడబ్ల్యూ రీజియన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావులు పిలుపునిచ్చారు. కందగట్ల సురేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ మహాసభలో కార్మికుల హక్కులపై భవిష్యత్ కార్యాచరణను చర్చించి రూపొందిస్తుందని, కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మల్లికార్జున్‌రావు, ఏదులాపురం గోపాలరావు, భూక్యా కిషన్, చలపతిరావులు పాల్గొన్నారు.

# డైలీ మార్కెట్ గురించి వినతి

కొత్తగూడెం టౌన్, జనవరి 28 - (ప్రభాతవార్త):



మాజీ మున్సిపల్ చైర్మన్ రావి రాంబాబు మున్సిపల్ మేనేజర్ సత్యనారాయణను కలిసి డైలీ మార్కెట్ గురించి వినతి పత్రం అందించారు. డైలీ మార్కెట్ టెండర్ గురించి ఆయన మాట్లాడారు. గత ఆగష్టు నుంచి అమలులో ఉన్న డైలీ మార్కెట్, దాన్ని పాడిన కాంట్రాక్టర్ మాదా శ్రీరాములు పాట పైకం మొత్తం చెల్లించారా లేదా అడగటం జరిగింది.

# వీరబ్రహ్మేంద్రస్వామి పూజలో పాల్గొన్న ఎడవల్లి



సుజాతనగర్, జనవరి 28 - (ప్రభాతవార్త):

సుజాతనగర్ మండలంలోని కేశవాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర సహిత శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ధ్వజస్తంభం సంప్రోక్షణ, ఆంజనేయ స్వామి వాహన ప్రతిష్ట, సిద్దయ్య స్వామివార్ల ప్రతిష్ట మహోత్సవంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, తాళ్లూరి శ్రీనివాస్, పెద్దమల్లు నాగేశ్వరరావు, గురజాల సీతయ్య, శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభ మహోత్సవంలో పాల్గొన్న పొంగులేటి

సుజాతనగర్, జనవరి 28 - (ప్రభాతవార్త):



మండలంలోని శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ధ్వజస్తంభ మహోత్సవంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. పూజలు చేశారు. ఈ పూజల్లో ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆళ్ల మురళి, తుళ్లూరి బ్రహ్మయ్య, పిచ్చిరెడ్డి, రజాక్, చీకటి కార్తీక్, హేమచంద్రాపురం సర్పంచ్ బండా వెంకటేశ్వర్లు, గౌస్‌భాయ్, సత్యనారాయణరెడ్డి, తాండ్ర నాగబాబు, సతీష్, రాజు, ఎంవీ రెడ్డి, రాము, నవీన్‌లు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభ ప్రతిష్టలోపాల్గొన్న ఎమ్మెల్యే వనమా

సుజాతనగర్, జనవరి 28 - (ప్రభాతవార్త):

మండలంలోని శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారి ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఎంపీటీసీ మూడ్ గణేష్, సర్పంచ్ హతీరాం, బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, నెహ్రు, గాజుల సీతారామయ్య, రవీందర్, కృష్ణార్జున్‌రావు, రవి, బావుసింగ్, ఆరీఫ్‌ఖాన్‌లు పాల్గొన్నారు.

# హెడ్డాఫీస్‌లో లిఫ్టు ప్రారంభం

కొత్తగూడెం, జనవరి 28 - (ప్రభాతవార్త):

సింగరేణి ప్రధాన కార్యాలయంలో నూతనంగా నిర్మించిన లిఫ్టును డైరెక్టర్ (పా) చంద్రశేఖర్, డైరెక్టర్ (ఫైనాన్స్) బలరాంలు పూజ చేసి ప్రారంభించారు. ముందుగా ప్రధాన కార్యాలయంలో కొత్త భవనంలో పూజలు చేసిన తరువాత రిబ్బన్ కట్ చేసి ఈ లిఫ్టును వారు ప్రారంభించారు. సింగరేణి తెలంగాణలో ఒక ముఖ్యమైన సంస్థ అని, మన సంస్థ నుంచే కాకుండా దేశ విదేశాల నుంచి, అదే విధంగా రాష్ట్రంలోని ముఖ్య నేతలకు, ముఖ్య అధికారులకు, ఉద్యోగులకు సౌకర్యవంతంగా ఉండేందుకు ఈ లిఫ్టును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కాలానుగుణంగా మార్పులు చేస్తూ ప్రధాన కార్యాలయాన్ని అందంగా తీర్చిదిద్ది మంచి ఆహ్లాదకరమైన నిర్మాణాలను చేపట్టినందుకు సివిల్, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ అధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జీఎంలు నరసింహారావు, బసవయ్య, ఆనందరావు, సుబ్బారావు, మల్లెల సుబ్బారావు, రమేష్‌బాబు, ఏజీఎం పర్స నలన కవితా నాయుడు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ములకలపల్లి, జనవరి 28 (ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని కొత్త గంగారం అటవీ ప్రాంతంలో శనివారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. టేకులపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు శ్రీనివాస్(45) పాల్వంచ వైపు నుంచి దమ్మపేట ద్విచక్రవాహనంపై వెళుతుండగా వాహనం అదుపుతప్పి కిందపడింది. ఈ సంఘటనలో కిందపడిన శ్రీనివాస్ తలకు తీవ్రగాయాలు కావడంతో 108 ద్వారా పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై సురేష్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాజేష్ కుటుంబానికి న్యాయం చేసినందుకు డైరెక్టర్(పా)కు కృతజ్ఞతలు

కొత్తగూడెం టౌన్, జనవరి 28 - (ప్రభాతవార్త):



సింగరేణి ఉమెన్స్ జూనియర్ కాలేజీ హాస్టల్ వర్కర్ రాజేష్ కుటుంబానికి న్యాయం చేసినా డైరెక్టర్ (పా) చంద్రశేఖర్‌కు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఉమెన్స్ డిగ్రీ కాలేజీ హాస్టల్ వర్కర్ రాజేష్ గత నవంబర్ నెలలో ఆత్మహత్య చేసుకొని చనిపోయాడని, రాజేష్ కుటుంబానికి న్యాయం చేస్తానని డైరెక్టర్ (పా) హామీ ఇచ్చారని, ఆ హామీని నెరవేర్చి ఒక దళిత కుటుంబానికి న్యాయం చేసిన డైరెక్టర్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# డైరెక్టర్ చంద్రశేఖర్‌కు ఘన సన్మానం

కొత్తగూడెం, జనవరి 28 - (ప్రభాతవార్త):

సింగరేణి సంస్థలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలంగా పనిచేస్తూ డైరెక్టర్ (పా)గా త్వరలో పదవీ విరమణ చేయనున్న చంద్రశేఖర్‌ను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్మికులు, నాయకులు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ ఆయనకు పూలమాల వేసి శాలువ కప్పి సత్కరించారు. వీకే 7 మైన్ మూతపడినా ఇక్కడ ఉద్యోగులను ఇక్కడే ఉండే విధంగా సహాయ సహకారాలు అందించారని, కరోనా సమయంలో క్వారెంటైన్ సెంటర్లు ఏర్పాటుకు, ప్రతీ ఒక్కరికీ వ్యాక్సిన్ డోస్ ఇప్పించడం ఇలా అన్ని పనులు సకాలంలో జరిగేలా డైరెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. ఈకార్యక్రమంలో 11మెన్ కమిటీ మెంబర్ కాపుకృష్ణ, కూసన వీరభద్రం, నాయకులు చిలక రాజయ్య, గౌస్, ఎండీ సత్తార్‌పాషా, శనిగరపకు కుమార్, శంకర్, నటరాజ్, నర్సింగం, సదానందం, నిమ్మల రాజేశ్వరరావు, బుడిగ రాజేఉశ్వరరావు, కిరణ్, వల్లాల శంకర్, లింగాల జోసెఫ్, వెజ్జాల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



## అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠకు ఆహ్వానం



పాల్వంచ, జనవరి 28 - ప్రభాతవార్త:
పట్టణంలోని పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో వచ్చే నెల 3,4,5 తేదీల్లో విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభం ప్రతిష్ఠల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఆహ్వానం పలికారు. ఈ మేరకు ఆయన ఇంటికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

## భజనమందిర్ రామాలయంలో రథసప్తమి

పాల్వంచ, జనవరి 28 - ప్రభాతవార్త:



పాల్వంచలోని శాస్త్రీరోడ్‌లో ఉన్న దశావతారముల భజనమందిర్ శ్రీ సీతారామాలయంలో శనివారం రథసప్తమి పండుగను నిర్వహించారు. తెల్లవారు జామున 5 గంటల నుంచి 11 గంటల వరకు ఆదిత్య హృదయ పారాయణం శ్రీ సీతారామ సేవాదళ్ సభ్యులచే సంకల్పం చేయడం జరిగింది. ఇలా చేయడం వల్ల ఆ సూర్యభగవానుడి పరిపూర్ణ అనుగ్రహానికి పాత్రులు అవుతారని, చరిత్రలో ఉన్నది భక్తుల నమ్మకం పారాయణం పూర్తి అయిన తరువాత తీర్థప్రసాదాలు స్వీకరించారు. వేద పండితులు గోపాల కృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు, సిబ్బంది కాశీ, శివ, నర్సమ్మ, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## వట్టిపల్లిలో ఘనంగా కాటమయ్య బోనాలు

మర్రిగూడ, జనవరి 28 ప్రభాతవార్త



మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో శనివారం గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కంఠ మహేశ్వరస్వామికి బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గౌడ మహిళలు బోనాలు నెత్తిన ఎత్తుకుని ఆలయానికి చేరుకుని స్వామి వారికి నైవేద్యాలు సమర్పించారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజుగౌడ్, మల్లేష్, సత్తయ్య, సత్యనారి, రాములు, రవి, నరేష్‌గౌడ్, సంఘం నాయకులు ముత్యాలు, శివ, నరేష్, కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలం

నడిగూడెం, జనవరి 28 ప్రభాతవార్త
కేంద్ర ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తుందని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. ఏప్రిల్ 5న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే కార్మిక, కర్షక ర్యాలీ, ధర్నాను విజయవంతం చేయా లని కోరారు. ఈ మేరకు నడిగూడెంలో శనివారం ప్రచారం చేపట్టారు. 40 రకాల లేబర్ కోడ్‌లను నాలుగు కోడ్‌లుగా కుదించిన కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు నిరసనగా ధర్నా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మండలంలో ప్రచారం నిర్వహించి కార్మికులను చైతన్యపరిచారు. కేంద్ర ప్రభుత్వం అవ లంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మికులు సంక్షోభంలో కూరుకు పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు

## భోజనశాల నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం

నడిగూడెం, జనవరి 28 ప్రభాతవార్త



స్థానిక శ్రీ షిర్డిసాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్నారు. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు అట్లూరి సత్యనారాయణరెడ్డి లక్ష రూపాయలు శనివారం విరాళంగా అందజేశారు. ఆయన భార్య సావిత్రమ్మ జ్ఞాపకార్థం భోజనశాల నిర్మాణానికి విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టు సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తుండడంతో భోజనశాల నిర్మాణానికి ఉపయోగ పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సాయి సేవా సమితి ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య, పసుపులేటి భిక్షం, మహేష్, ఉపేందర్, ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీకి ఆధార్ లింక్ తప్పనిసరి

### -జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య



దంతాలపల్లి, జనవరి 28, ప్రభాతవార్త
జాతీయ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసే కూలీలకు నగదు రావాలంటే ఆధార్ లింక్ తప్పనిసరి అని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉపాధి హామీ పథకం మండల కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి కూలీకి సంబంధించిన ఆధార్ కార్డును ఉపాధి హామీ పనులకు ఆన్‌లైన్‌లో నమోదుచేసుకోవాలని, ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులలో జాప్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. ఆయన వెంట ఏపీవో రామకృష్ణ, సిసిలు ప్రవీణ్, ఉపేందర్, వెంకన్న, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.




## దళిత బంధులో దళితులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

కోదాడ టౌన్, జనవరి 28 ప్రభాతవార్త
నిరుపేదలైన దళితులకు దళిత బంధు పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వా లని టిఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతాబాబు మాదిగ, జిల్లా అధ్యక్షుడు పడిదల రవి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో టిఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు దళిత బంధు పథకం ప్రవేశపెట్టిన సీఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ పథకం సక్రమంగా అమలు జరగాలంటే రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా రాష్ట్ర స్థాయిలో నిజాయితీ కలిగిన ఐఎస్ అధికారిని నియమించి జిల్లా కలెక్టర్, ఎంపీడీవోల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 3న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు, 19న ఇందిరా పార్కు వద్ద మీటింగ్‌లు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కలకొండ




## కిట్స్‌లో ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు

కోదాడ రూరల్, జనవరి 28 ప్రభాతవార్త




స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు మొదటి సంవత్సరం విద్యార్థినిలకు ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు నిర్వహించినట్లు కళాశాల ఛైర్మన్ నీలా సత్య నారాయణ తెలిపారు. ఈ స్వాగతోత్సవ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ పాల్గొని విద్యార్థినిలనుద్దేశించి సీనియర్ విద్యార్థినిలు జూనియర్ విద్యార్థినిలకు ఆదర్శంగా, స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. మొదటి సంవత్సరం నుండే భవిష్యత్ లక్ష్యాలను ఏర్పర్చుకుని పట్టుదలతో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు ఎన్. రమేష్, నరేష్‌రెడ్డి, ఎజాజ్, స్రవంతి, జనార్దన్, అధ్యాపకులు గుగులోతు నాగేశ్వరరావు, వెంకటరమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

## క్రీడాకారుణికి రూ.50వేలతో చేయూత



నెల్లికుదురు, జనవరి 28, ప్రభాతవార్త
మండల కేంద్రానికి దొనికెన రమేష్ దంపతుల కూమార్తె దొనికెన జిహ్వాని షూటింగ్‌బాల్ గెమ్‌లో ఇంటర్నేషనల్‌కు ఎంపికైయ్యింది. నిరుపేద కుటుంబానికి చెందిన దొనికెన జిహ్వాని ఇంటర్నేషనల్ షూటింగ్‌బాల్ గెమ్‌లో పాల్గొనడానికి వెళ్ళేస్థితిలో లేక ఇబ్బందులు పడ్డుండటంతో విషయం తెలుసుకున్న స్మైల్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ కొరుకొప్పుల మహేష్ జిహ్వానిని శాలువతో సన్మానించి ఆర్థికంగా ఆదుకోవడానికి ముందుకొచ్చి రూ.50వేలను మహేష్ తండ్రి కొరుకొప్పుల రామానుజం, స్థానిక ఎస్సై పత్తిపాక జితేందర్,స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి చేతుల మీదుగా స్థానిక విశ్రాంతి భవనంలో శనివారం అందచేసి ఆర్థికంగా ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,వరిపాటి వెంకటరెడ్డి, రామచంద్రు, గండి వెంకన్న, క్రాంతి,ఎడ్ల మహేష్, పెరుమాండ్ల జగన్, ఇమాన్ ఖాన్,సూదగాని రమేష్, దేశగాని రమేష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పెరిగిన పోస్టల్ వడ్డీరేట్లనుసద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి, జనవరి 28 ప్రభాతవార్త
దేశవ్యాప్తంగా ఈ సంవత్సరం తపాలా శాఖలో అన్ని పోస్టల్ పథ కాలకు వడ్డీరేట్లు భారీగా పెరిగాయని, ఆ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ హుజూర్‌నగర్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి. సందీప్ కోరారు. శనివారం మండలంలోని వెంట్రా ప్పురం గ్రామంలో బ్రాంచ్ పోస్టల్ ఆఫీస్‌ను ఆకస్మికంగా సందర్శించి మాట్లాడారు. భారత ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని విని యోగించుకుని పొదుపు పథకాల్లో భాగస్వాములు కావాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి మూడు నెలలకొకసారి వడ్డీరేట్లను సవరిస్తుందని ఇందులో భాగంగా జనవరి 1, 2023 నుండి పోస్టాఫీస్ వడ్డీరేట్లనరు భారీగా పెంచిందని వాటికి సంబంధించిన వివిధ పథకాల వడ్డీ రేట్ల వివరాలను వెల్లడించారు. పెరిగిన వడ్డీ రేట్లు ప్రజలకు తెలిపేందుకు ఈ నెల శని, ఆదివారం డివిజన్ వ్యాప్తంగా అన్ని పోస్టాఫీసుల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఓ సతీష్, బిపిఎం శ్రీకాంత్, ఎబీపీఎం బాలాజి ఉన్నారు.

# నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

### అంగరంగ వైభవంగా నిర్వహణ భక్త రామదాసు కళాక్షేత్రం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రియల్టర్ అసోసియేషన్ (టీఆర్ఎ) కమిటీ తరుపున



*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 28, ప్రభాతవార్త :*

ఖమ్మం నగరంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర రియల్టర్ అసోసియేషన్ (టీఆర్ఎ) వారి ఖమ్మం జిల్లా కమిటీ తరుపున నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం పట్టణ అధ్యక్షులు ఎస్కె అన్వర్‌పాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి పటాన్ జానీల అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రా రియాల్టర్ అసోసియేషన్ అధ్యక్షులు నారగోని ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకపోతుల నర్సయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావులు పాల్గొని మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి ఉద్యోగ అవకాశాలు కల్పించకపోయినా మేము తెలంగాణ గవర్నమెంట్‌కి చేస్తున్న వ్యాపారంలో 7శాతం టాక్స్ రూపంలో మరళ గవర్నమెంట్‌కి మేము డబ్బులు కడుతున్నామని అన్నారు. అయినా సరే తెలంగాణ గవర్నమెంట్ మా మీద కక్షపూర్తిగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా సీఎస్ సోమేష్‌కుమార్‌ని కలిసి అనేక సందర్భాల్లో మేము జీపీ లెఔట్ వెంచర్స్ కి తక్షణమే రిజిస్ట్రేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏది జరగాలన్నా... ఏది కావాలన్నా... అదే ఖమ్మం జిల్లా నుండే మొదటి అడుగు పడాలని కొనియాడారు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రం మొత్తంలో ఖమ్మం జిల్లా కమిటీ చాలా యాక్టీవ్‌గా పనిచేస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో రియల్ ఎస్టేట్ రంగానే చట్టపరమైన విధానం తీసుకొచ్చే రూపంగా మేము తెలంగాణ రియల్టర్ అసోసియేషన్ పోరాడుతామన్నారు. జిల్లా నలుమూలల నుండి భారీగా తరలివచ్చిన ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకంగా ఖమ్మం రూరల్ మండలం అధ్యక్షులు బిల్లా సతీష్‌బాబు అధ్యక్షతన 50మంది మహిళా కళాకారుల చేత భారీ ర్యాలీగా తరలించినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రియల్టర్ అసోసి యేషన్ అధ్యక్షులు అన్నం వీరప్రసాద్ రావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటేపల్లి జనార్దన్‌రావు,, జిల్లా రియల్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలూరు రాము, వెంచర్స్ అసోసియేషన్ నెంబర్ గరికపాటి ఆంజనేయ ప్రసాద్, క్రెడాయి జిల్లా కమిటి అధ్యక్షులు బండి జయకిషోర్, సీనియర్ రియల్టర్ కోటేశ్వర్, మహిళా కమిటీ మంద ఉషారాని, బరిగెల లలిత, చలమల సుజాత, నున్న కృష్ణప్రియ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

# మరో రెండు రోజుల్లో సర్వే బృందాల పరిశీలన

### - రిజెక్టు అయిన ధరఖాస్తులను పరిశీలిస్తారు : ఎమ్మెల్యే

*కొత్తగూడెం, జనవరి 28 - ప్రభాతవార్త:*



ఇంటి క్రమబద్ధీకరణ పట్టాల కోసం ధరఖాస్తు చేసుకొని రిజెక్టు అయిన వారి ధరఖాస్తులను పరిశీలించేందుకు మరో రెండు రోజుల్లో సర్వే బృందాలు పట్టణంలోని వార్డుల్లో పర్యటించి పరిశీలన చేస్తారని, మరొకసారి ఈ అవకాశాన్ని కల్పించినట్లు జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. కొత్తగూడెం పట్టణంలో 76 జీవో ప్రకారం అనేక మందికి ఇండ్ల క్రమబద్ధీకరణ చేసి పట్టాలు ఇవ్వడం జరిగిందని, అనంతరం రిజిస్ట్రేషన్ కూడా పూర్తి చేయించామన్నారు. 141, 142, 143 సర్వే నంబర్లలో నివసిస్తున్న వారికి పట్టాలు ఇప్పించేందుకు జీవోనంబర్ 76 ద్వారా న్యాయం చేయడం జరిగిందని, పట్టాలు పొందేందుకు మరలా 76 జీవో ఆన్‌లైన్ సమయాన్ని పొడిగించా మన్నారు. దాదాపు 1536 మంది ఇంటి పట్టాల కోసం ధరఖాస్తు చేసుకున్నారని, సర్వే టీములు అన్ని వార్డులకు పంపించి ఎంక్వైరీ చేయించడం జరిగిందని, ఈ సారి దాదాపుగా 450 మందిని మాత్రమే అర్హులుగా నిర్ణయించడం జరిగిందని, కానీ దాదాపుగా ఇంకా వెయ్యి మంది అర్హులైన వారి ధరఖాస్తులు తిరస్కరించారని, ఇది సిబ్బంది అవగాహన రాహిత్యమే కారణమని, అర్హులకు తగిన న్యాయం చేస్తామన్నారు. అందుకోసమే మరలా ఈ సర్వే చేపట్టామని, ప్రజలు సహకరించాలని కోరారు.

# సమాచార హక్కు చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

### రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ డా॥ గుగులోతు శంకర్‌నాయక్




*ఖమ్మం, జనవరి 28, ప్రభాతవార్త :*

విద్యార్థులు సమాచార హక్కు చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ డా॥ గుగులోత్ శంకర్‌నాయక్ శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో సమాచార హక్కు -2005పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కమీషనర్ మాట్లాడుతూ.... పట్టదల ఉంటే దేనినైనా సాధించగలమనే దృడ సంకల్పంతో ముందుకు వెళ్ళాలని విద్యార్థులకు రాష్ట్ర సమాచార హక్కుచట్టం కమీషనర్ డా॥ గుగులోతు శంకర్‌నాయక్ దిశా నిర్దేశం చేశారు. తాను మారుమూల తండాలో జన్మించి ఖమ్మం జిల్లాలో ఇదే ప్రభుత్వ కళాశాలలో విద్యనభ్యసించి పట్టుదలతో నేడు రాష్ట్ర సమాచార హక్కు కమీషన్ చైర్మన్ స్థాయికి ఎదగడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యతోనే గౌరవం లభిస్తుందని, విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని నిర్ధేశించుకోవాలని ఆయన పేర్కొన్నారు. అధ్యాపకులు విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను, ప్రతిభలను వెలికి తీసే విధంగా విద్యాబోధన జరగాలన్నారు. సమాచార హక్కు చట్టం సామాన్యుని చేతిలో వజ్రాయుదం లాంటిదన్నారు. మొదటి అప్పిలెట్ అథార్టీ ఉంది. పరిష్కారం చేయని యెడల సెక్షన్ 19 (3) ప్రకారం రాష్ట్ర సమాజం కమిషనర్ ధరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. ఇట్టి జాఢ్యాన్ని తొలగించి, విద్యార్థులు, ప్రజల్లో చైతన్యం నింపేందుకు 30రోజుల కాల వ్యవధిలో సమాచారం అందించే విధంగా కమిషన్ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పౌరులకు సమాచారం అందజేయడం, సత్వర పరిష్కారానికి రాష్ట్ర కమిషన్ మూడు నుంచి 6నెలల లోపే కేసు విచారణ చేపట్టి సమాచారం అందిస్తూ విజయవంతంగా ముందుకు వెలుతుందని అఆన్నరు. సమాచార హక్కు చట్టంపై యువతకు అవగాహన సదస్సులు నిర్వహి స్తున్నామని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు ఏలా ఉపయోగించు కుంటున్నామో, సమాచార హక్కు చట్టాన్ని కూడా అదే తరహాలో సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా॥ మహ్మద్ జాకిరుల్లా, అధ్యాపకులు బి వెంకటేశ్వరరావు, రత్నప్రసాద్, డా॥ జాన్‌మిల్టన్, సీతారాం, గోపి, రమేష్, నాగూరు, సత్యవతి, విద్యార్థులు తదితరులు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# చెట్టే గ్రామ పంచాయతీ కార్యాలయం

### - చెట్టుకిందనే గ్రామసభ
### - పక్కా భవనం మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి

*పాల్వంచ రూరల్, జనవరి 28 - ప్రభాతవార్త:*





పాల్వంచ మండలం దంతెలబోర ఎస్సీ కాలనీ గ్రామ పంచాయతీలో శనివారం సర్పంచ్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో ఈజీఎస్ఓ భాగంగా 14వ సామాజిక తనిఖీకి సంబంధించిన గ్రామసభ నిర్వహించారు. అయితే పంచాయతీకి పక్కా భవనం లేకపోవడంతో ఓ చెట్టు కిందనే ఈ సభను నిర్వహించాల్సి వచ్చింది. నూతనంగా ఏర్పడిన పంచాయతీకి పక్కా భవనం లేకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... నూతనంగా ఏర్పాటైన పంచాయతీకి పక్కా భవనం లేక అద్దె భవనం దొరక్క గత్యంతరం లేని పరిస్థితుల్లో చెట్టుకిందనే గ్రామ కార్యకలాపాలను నిర్వహిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు, స్టేజీలపై ప్రసంగిస్తూ చెప్తున్నారు మరీ మాకు ఈ బంగారు తెలంగాణలో రాష్ట్ర అభివృద్ధిలో దూసుకుపోతుందని చెప్తున్నార మా పంచాయతీ దుస్థితి ఏంటని ప్రశ్నించారు. అభివృద్ధి అంటే చెట్టుకిందనే గ్రామసభ నిర్వహించడా అంటూ ప్రశ్నించారు. ఎమ్మెల్యేను ఎన్నోసార్లు కలిసి విన్నవించుకన్నా పట్టించుకోవడం లేదు. కలెక్టర్ సార్ ఇక మీరే మాకు దిక్కు అని ఆయన వేడుకునర్నారు. ఈ గామ్రంలో ఏఈ మంగు, డీఆర్పీ రమ్యకృష్ణ, పంచాయతీ సెకట్రరీ రాజశేఖర్, టీఏ శ్రీను, ఎఫ్ఏ శంకర్, ఉప సర్పంచ్ వెంకటనర్సమ్మ, వార్డు సభ్యులు శ్రీలత, లక్ష్మీ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జుడీషియల్ ఎంప్లాయిస్ అడక్ కమిటీ ఎన్నిక

### - అధ్యక్ష, కార్యదర్శులుగా రామిశెట్టి, ఢీకొండ

*కొత్తగూడెం లీగల్, జనవరి 28 - ప్రభాతవార్త:*



జిల్లా జుడీషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అడక్ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా జుడీసెల్ ఎంప్లాయిస్ అసోసియేసన్ కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా రామిశెట్టి రమేష్, కార్యదర్శిగా ఢీకొండ రవికుమార్‌లతో పాటు ఉపాధ్యక్షులుగా నిర్మల మల్లికార్జున్, ట్రెజరర్‌గా లగడపాటి సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీరంగం రామకృష్ణ, మహిళా ప్రతినిధిగా ప్రమీల తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జుడీసెల్ ఎంప్లాయిస్‌లో నెలకొన్న సమస్లయ సాధన కోసం తమపై ఉంచిన ఈ బాధ్యతను పదవిగా భావించకుంఆడ నిరంతరం సమస్యల సాధన కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

# సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన పోట్ల

*చుంచుపల్లి, జనవరి 28 - ప్రభాతవార్త:*

మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన కళ్లెం సత్యనారాయణ గౌడ్ ఇటీవల ప్రమాదశాత్తు చెట్టు మీద నుంచి జారి కింద పడి మరణించారని తెలిసి ఆయన కుటుంబాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు పరామర్శించారు. ఆర్థిక సాయం చేశారు. ఆయన వెంట జేబీ శౌరి, ఏనుగుల అర్జున్‌రావు, కసనబోయిన భద్రం, అల్లాడి నరసింహారావు, బిక్షపతి, గుమ్మడి శ్రీను, పెనగడప దుర్గారావులు ఉన్నారు.

## ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రైన్ ది ట్రైనర్స్ వర్క్‌షాప్ కార్యక్రమం

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 28, ప్రభాతవార్త :



ఖమ్మం శ్రీ బాలాజీ ఎస్టేట్స్ కార్యాలయం నందు ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2రోజులు జరిగే వర్క్‌షాప్‌నను ఖమ్మం నగర మేయర్ పూలుకల్లు నీరజ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శనివారం ప్రారంభించారు. సమాజంలో మార్పు తీసుకురావడానికి ఇంపాక్ట్ ఫౌండేషన్ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఆత్మవిశ్వాసం కలిగే తరగతులు నిర్వహించడమే కాకుండా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందించడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. ఈ 2రోజులలో ట్రైనర్స్‌కు వివిధ అంశాలపై అవగాహన కల్పించి మంచి వక్తలుగా గుర్తింపు తీసుకొచ్చే విధంగా ఈ వర్క్‌షాప్ ఉంటుందని నిర్వాహకులు ఆకుల వెంకటేశ్వర్లు, మారోజు రమేష్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ ఎస్టేట్స్ ఎండి వత్స వాయి రవి, కూరాకుల వలరాజు, కార్పొరేటర్, ఖమ్మం ట్రైనర్స్ ఎన్ వెంకటేశ్వర్లు, రాగిణి, యాదగిరి, రవీందర్, ఆశ, నీరజ, శారద, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు ఎమ్మెల్యే సండ్ర ఆశీస్సులు


కల్లూరు, జనవరి 28, ప్రభాతవార్త



మండల పరిధిలోని తెలగారం, మర్లపాడు గ్రామాలకు చెందిన జగదాభి సీతారామరాజు కుమారుడి వివాహ వేడుకలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, ఎంపిటిసి ఉప్పు సుబ్బారావు, గ్రామ సర్పంచ్ మోదుగు యశోద, వీరయ్య, పాటి రామారావు, మాచినేని కృష్ణమూర్తి, జగదభి అర్జునరాజు, తొలికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలపై గిరిజనేతరుల దాడి హేయనీయం

ములకలపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :



ఆదివాసీలపై గిరిజనేతరుల దాడి హేయనీయమని ఆదివాసీ సేన జిల్లా కన్వీనర్ ఊకే రవి అన్నారు. శనివారం ములకలపల్లి మండలం ముత్యాలంపాడులో శుక్రవారం అర్ధరాత్రి ఆదివాసీ విద్యార్థులపై గిరిజనేతరులు మూకుమ్మడిగా దాడిచేసి చంపుతామని దౌర్జన్యం చేశారని, గిరిజనేతరుల పక్షాన నిలబడి గిరిజనులపై కేసులు నమోదు చేయించడం తాటికి తగదన్నరు. ఈ దాడికి కారణమైన గిరిజనేతరులను ఏజెన్సీ ప్రాంతం నుంచి తరిమికొట్టాలని, లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవితో పాటు బాధితులు కుంజా మధు, కోండ్రు సాయి, కాక దిలీప్, తాటి అశోక్, కూరం సతీష్, కూరం శివ, మండల నాయకులు తానం శివకృష్ణ, తానం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లబొల్లి మాటలతో కాలక్షేపం చేస్తున్న వనమా

### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్

కొత్తగూడెం, జనవరి 28 - ప్రభాతవార్త:



కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధికి వందల కోట్లు ఖర్చు పెడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని, కానీ అభివృద్ధి మాత్రం ఎక్కడా కనిపించడం లేదని, స్థానిక ఎమ్మెల్యే వనమా కల్లబొల్లి మాటలతో కాలక్షేపం చేస్తున్నాడని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గతంలో కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినట్లు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. పట్టణ సుందరీకరణ, నియోజకవర్గం వెలిగిపోతుందని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారని, ఆ నిధులు ఎక్కడా ఖర్చు పెట్టారని నిలదీశారు. పురపాలక వార్డుల్లో కనీస సమస్యలు పరిష్కారం కాలేదని, డ్రైనేజీలు, అంతర్గత రోడ్లు, వీధి లైట్లు ఎప్పటిలాగే శిధిలావస్థలోనే ఉన్నాయని మండిపడ్డారు. కిన్నెరసాని మంచినీరు నెలలో పది రోజులు కూడా రావడం లేదని, ఈ సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి రూ.130 కోట్లు విడుదల కానున్నట్లు ప్రకటించి నెలలు గడుస్తున్నా నేటికీ రూపాయికూడా రాలేదని విమర్శించారు. మేదరబస్తీ రైల్వే నిర్వాసితులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు రెండు నెలల్లో నిర్మించి ఇస్తామని మాట ఇచ్చి నేటికీ నెరవేర్చలేదని, ఈ నెల 3న రైతు బజార్ షాపులు కూల్చివేస్తే నిరసన పేరుతో హంగామా సృష్టించి ఆ తర్వాత తూతూ మంత్రంగా నూతనంగా మరో కాంప్లెక్స్ నిర్మిస్తామని కొబ్బరికాయ కొట్టి నానా హడావుడి చేసి ఆ ప్రంత వ్యాపా రస్తులను మభ్యపెట్టారని అన్నారు. ఇప్పటికైనా ఆయా మున్సిపాలిటీ వార్డుల్లో పేరుకుపోయిన పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, నిధుల దుర్వినియోగం కాకుండా పారదర్శకంగా టెండర్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరికీ 200 గజాల చొప్పున ఇండ్ల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాగుల రవికుమార్ , శనిగరపు నిరంజన్‌కు మార్, అల్లకొండ శరత్, ధనుంజయ్, ఆకుతోట పవన్‌కల్యాణ్‌లు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు చింపడం హేయనీయ చర్య

### -యువత రాజకీయ ఉచ్చులకు బలికావద్దు...వివాదాలకు దూరంగా ఉండాలి

### -మాజీ ఎమ్మెల్యే,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు

ములకలపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :



అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చింపడం హేయనీయమైన చర్యని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు వద్ద తన అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కొందరు చింపడం హేయనీయచర్యగా అభివర్ణించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చింపడం తగదని, బీఆర్ఎస్ ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు చేస్తూ యువతను తన రాజకీయ స్వలాభం కోసం వాడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తన 35 ఏళ్ల రాజకీయ అనుభవంలో ఎప్పుడూ ఇలాంటి నీచమైన ఘటనలు చోటుచేసుకోలేదన్నారు. యువత ఇలాంటి వివాదాలకు దూరంగా ఉండాలని, అధికారం అన్నది శాశ్వతం కాదని, అధికారదాహంతో చేసే నీచరాజకీయాలకు యువత దూరంగా ఉండాలన్నారు. వాటి ఉచ్చులో పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పేటేటి నర్సింహారావు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు కోరంపల్లి చెన్నారావు, బుగ్గారపు సత్యనారాయణ, ఎండీ.జహీర్, గాదెగోని వెంకటేష్‌గౌడ్, వినోద్, కుంజా రాజేష్, తాటి భద్రం, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య హబ్‌గా ఖమ్మం ఎదుగుతోంది

### కార్తికేయ మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రి ప్రారంభం

### నగర మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం, జనవరి 28, ప్రభాతవార్త :



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఖమ్మం ఆరోగ్యహబ్‌గా ఎదుగుతోందని నగర మేయర్ పునుకొల్లు నీరజ శనివారం పేర్కొన్నారు. ఖమ్మం నగరం వైరా రోడ్డులో డా॥ బీకె ప్రసాద్, డా॥ పి కౌలస్య సారధ్యంలో ఏర్పాటు చేసిన కార్తికేయ మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రిని నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... ప్రజా అవసరాలకు అనుగుణంగా రోగులకు ఈ ఆస్పత్రి అందుబాటులో ఉండడం అభినందనీయమని, దీనిని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అత్యాధునిక వైద్య సదుపాయాలు ఏర్పాటు కలిగి ఉండడం, తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు పొందేందుకు ఈ ఆస్పత్రి అణువుగా ఉందని మేయర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి నిర్వాహకులు డా॥ బికె ప్రసాద్, డా॥ కౌసల్యను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు డా॥ భాగం కిషన్, డా॥ తేజావత్ సురేష్, ఆర్జెసీ, ఎస్బీఐటీ విద్యాసంస్థల చైర్మన్ ఆర్జెసీ కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేటర్లు బిజీ క్లైమెట్, పసుమర్తి రామ్మోహన్, కన్నం సాయిప్రతాప్, రవి తదితరులు పాల్గొన్నారు.

## వజ్రమ్మకు నివాళులర్పించిన మాలమహానాడు నాయకులు

చుంచుపల్లి, జనవరి 28 - ప్రభాతవార్త:

మాలమహానాడు నాయకురాలు రాయుడు వజ్రమ్మ దశదిన కర్మల సందర్భంగా జిల్లా మాలమహానాడు నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రుద్రంపూర్ పంచాయతీలో ఉన్న ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్, పుష్పలత, గందం కల్పన, గొల్కొండ, భాగ్యలక్ష్మి, గుంటి రాజశేఖర్, సారిక, శివ, అమృతరావు, సోమరాజు, టీఎన్ మూర్తి, హరినాథ్, నగేష్, భరత్‌లు ఉన్నారు.



# లింగమంతుల జాతర ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి: రేగా





మణుగూరు, ప్రభాతవార్త, జనవరి28 : శ్రీ భవానీ లింగమంతుల జాతర ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం రేగులగండి గ్రామం వద్ద లింగమంతుల స్వామి ఆలయాన్ని, పరిసరాలను పరిశీలించారు. అశ్వాపురం, మణుగూరు, పినపాక తదితర మండలాల నుండి లింగమంతుల స్వామి జాతరకు పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. జాతరకు కావాల్సిన సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా అధికారులతో మాట్లాడి విద్యుత్, మంచినీటి సౌకర్యంతోపాటు వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా అయ్యేలా చూస్తాని అన్నారు. అనంతరం వచ్చే నెల 5,6 తేదీల్లో జరుగు జాతర కరపత్రాలు ఆవిష్కరించారు. తొలుత శ్రీభవానీ లింగమంతుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, అశ్వాపురం మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సంపూర్ణ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం లైబ్రరీ: రేగా

## విద్యార్థులు, యువత ఉపయోగించుకోవాలి





మణుగూరు, ప్రభాతవార్త, జనవరి28 : సంపూర్ణ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని, అత్యంత హంగులతో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేసినట్లు విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సిద్ధమైయ్యే యువతకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండల కేంద్రంలో డిజిటల్ లైబ్రరీని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు డిజిటల్ లైబ్రరీ ఉపయోగించుకోవాలని, డిజిటల్ లైబ్రరీలో కాన్ఫిరెన్స్ హాల్ అత్యాధునీకంగా తయారు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల భర్తీ కోసం నిర్వహించే పోటీ పరీక్షల సందర్భంగా సంబంధిత స్టడీ మెటీరియల్ ఏర్పాటు చేసేలా రూపొందించినట్లు ఆయన తెలిపారు.

## రేగాను కలిసిన టీటీయూ జేపీసీ నాయకులు



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి28 : ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ట్రైబల్ టీచర్స్ యూనియన్ జేపీసీ ఆధ్వర్యంలో నాయకులు కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈపీ ఆపరేటర్ స్పెషల్ గ్రేడ్ టెస్ట్



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి28 : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ-2 బేస్ వర్కు షాపు నందు శనివారం కొత్తగూడెం రీజియన్ స్థాయిలో విధులు నిర్వహిస్తూ తగిన అర్హత కలిగిన ఏ గ్రేడ్ ఈపీ ఆపరేటర్లకు అంతర్గత స్పెషల్ గ్రేడ్ ఈపీ ఆపరేటర్ల పదోన్నతుల భర్తీకి ఇంటర్వ్యూలు, టెస్ట్ నిర్వహించారు. అంతర్గత స్పెషల్ గ్రేడ్ ఈపీ ఆపరేటర్ల పదోన్నతుల 18 ఖాళీల భర్తీ కోసం ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, డీజీఎం(పర్సనల్) కార్పోరేట్ కె.అజయ్‌కుమార్, ఎస్ఈ దాసరి రాజశేఖర్, సింగు శ్రీనివాస్, ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి బీసీ ఎంప్లాయిస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మణుగూరు,** : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ నూతన క్యాలెండర్ శనివారం జీఎం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంచార్జి జిఎం జి.నాగేశ్వరరావు, అసోషియేషన్ ఏరియా అధ్యక్షులు లక్ష్మీపతిగౌడ్, డి.వీరభద్రయ్య, జి.శ్రీనివాసరావు, కీర్తి రమేష్, మధుబాబు, సురేష్, కృష్ణమూర్తి, కన్నమ్మ, కుమారస్వామి, కరుణాకర్, తిరుపతయ్య పాల్గొన్నారు.

## ప్రీమియర్ వర్కర్ల సమ్మెకు మద్దతు



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి28 : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ప్రీమియర్ కార్మికుల సమ్మెకు ఐఎఫ్‌టీయూ మద్దతు తెలిపింది. తమ వేతనాలు పెంచాలని గత 5 రోజులుగా ఏరియాలో సమ్మె చేస్తున్న ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీ కార్మికుల సమ్మె శిబిరాన్ని శనివారం ఐఎఫ్‌టీయూ నాయకులు ఎండి గౌస్ సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యాకయ్య, ఎర్రయ్య, నర్సింహారావు, బాబురావు, వెంకటేశ్వర్లు, బుచ్చిరాములు, సత్యం, శ్రీను, బాబు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ



కరకగూడెం, ప్రభాతవార్త

కరకగూడెం మండల కేంద్రంలో మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో యువతకు వాలీబాల్ కిట్లు అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజక వర్గంలోని యువత క్రిడా స్పూర్తితో ముందుకు సాగాలాని, క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యంగా ఉంచుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్తె సత్యనారాయణ, యర్ర సురేష్. జలగం కృష్ణ. పూనెం శంకరయ్య, గొగ్గల రవి, తదితరులు పాల్గొన్నారు.



←




## నేడు మారెళ్ళపాడు ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన



అశ్వాపురం, జనవరి28, ప్రభాతవార్త. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా బీజీకొత్తూరు వద్ద వున్న పంప్‌హౌస్ నుండి 25వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకానికి నేడు పభుత్వవిప్, రేగా కాంతారావు శంకుస్థాపన చేయనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కోడి అమరేందర్, మర్రి మల్లారెడ్డి తెలిపారు. ఈ పథకం ద్వారా అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాలలో 17వేల ఎకరాలకు సాగునీరుగా గోదావరి జలాలు పారనున్నాయి. ఎలకలగూడెం సమీపంలోని మారెళ్ళపాడులో రిజర్వాయర్ ఏర్పాటుచేసి అక్కడినుండి తుమ్మలచెరువుకు, మణుగూరు, పినపాక మండలాలకు కాలువల ద్వారా అనుసంధానం చేయనున్నారు. శంకుస్థాపనకు తుమ్మలచెరువు ఆయకట్ట రైతులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## శ్రీ భవాని లింగమంతుల జాతర ఏర్పాట్లను పరిశీలించిన రేగా



అశ్వాపురం, జనవరి28, ప్రభాతవార్త. మండలపరిధిలోని రేగులగండిలో యాదవుల ఆరాధ్యదైవం శ్రీ భవాని లింగమంతుల జాతర ఏర్పాట్లను శనివారం ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పరిశీలించారు. ముందుగా ఆయన శ్రీ భవాని లింగమంతుల స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి5, 6తేదీలలో జరిగే జాతర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆలయ కమిటి సభ్యులకు సూచించారు. జాతరకు ముఖ్యమైన కరెంటు, త్రాగునీరు, రోడ్డుసౌకర్యం సింగరేణి ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటిసభ్యులు, యాదవులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో 75 కుటుంబాలు చేరిక



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి28 :మణుగూరు మండలం సీతానగరం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 75 కుటుంబాల వారు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయన అందరికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, రామిడిరామిరెడ్డి, టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు డి.వీరభద్రయ్య, కాపా శివాజీ, సీహెచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తిలో ఆదర్శంగా జేకే-5 ఉపరితల గని

ఇల్లెందు, ప్రభాతవార్త :
సింగరేణిలోనే బొగ్గు వెలికి తీయడంలో ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఉపరితల గని ప్రత్యేకంగా నిలిచింది. గత కొన్ని సంవత్సరాలుగా గనికి ఇచ్చినటువంటి వార్షిక లక్ష్యాన్ని గడువులోపే సాధించి, ఉత్పత్తి సాధనలో ముందు వరుసలో ఉంటుంది. జేకే-5 ఉపరితలగనిలో 271 మంది ఉద్యోగులున్నారు. భద్రతతో కూడిన ఉత్పత్తి కోసం ఉద్యోగులంతా కలిసికట్టుగా ఒకరికి ఒకరు సహాయ సహకారాలతో ముందుకు సాగడంతోనే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 63 రోజుల ముందుగానే నిర్దేశిత లక్ష్యాన్ని సాధించడంతో పాటు 102 శాతం ఉత్పత్తితో దూసుకుపోయింది. గత ఆర్థిక సంవత్సరం 2021-22 గాను సంస్థ నిర్దేశించిన 20 లక్షల టన్నులకు గాను 24.98 లక్షల టన్నులను ఉత్పత్తి చేసింది. గత ఏడాది డిసెంబరు నెల చివరి కల్లా జేకే-5 నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని అధిగమించింది. 2021-22లో 20 లక్షల టన్నుల లక్ష్యం కాగా, 24.98 లక్షల టన్నులను డిసెంబర్ నెల చివరి వారంలోనే పూర్తి చేశారు. 2022-23లో 14.50 లక్షల టన్నులకు గాను 14.52 లక్షల టన్నులు ఈనెల 22వ తేదీ వరకే పూర్తి చేశారు.

**ఇల్లెందు ఏరియా ప్రత్యేకంగా నిలుస్తుంది : జీఎం**

ఇల్లెందు ఏరియాలోని ఉద్యోగులంతా సమిష్టిగా ముందుకు సాగడంతో నిర్దేశిత ఉత్పత్తి సాధ్యమవుతుందని ఇల్లెందు ఏరియా జనరల్‌మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. సింగరేణి సంస్థ నిర్దేశించినటువంటి వార్షిక లక్ష్యాన్ని 63 రోజుల ముందే సాధించడం చాలా సంతోషంగా ఉందని, జేకే-5 ఉపరితలగని ఏరియాకు వెన్నుముకలా నిలుస్తుందని తెలిపారు. లక్ష్యసాధనలో ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు పోవడం, ఉత్పత్తి స్థాయిలో ఉద్యోగులు, అధికారులు, కార్మిక సంఘ నాయకులు కృషి ఎంతో ఉందన్నారు. ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అను నినాదంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు పోగుతున్నామని, వార్షిక లక్ష్యం సాధించడం కోసం కృషి చేసిన అధికారులకు, ఉద్యోగులను జీఎం షాలేమురాజు అభినందించారు.

**కార్మికుల ఐక్యతతోనే ముందుకు - ప్రాజెక్టు ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు**

ఉద్యోగులంతా కలిసికట్టుగా ముందుకు సాగడంతోనే నిర్దేశిత వార్షిక లక్ష్యాన్ని సాధించమాని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని ఇచ్చిన గడువులోపే సాధించడం ఆనందంగా ఉందని ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు తెలిపారు. దీనికి కృషి చేసిన ఉద్యోగులు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**ముందస్తు ప్రణాళికతోనే లక్ష్యసాధన - గని మేనేజర్ పులి పూర్ణచందర్**

జేకే-5 గనిలో ఉద్యోగులందరూ ఐక్యంగా ఉంటూ లక్ష్య సాధనలో ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు పోవడంతోనే సంస్థ నిర్దేశించిన వార్షిఖ లక్ష్యాన్ని 63 రోజుల ముందే సాధించామని గని మేనేజర్ పులి పూర్ణచందర్ తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారికి అందుబాటులో ఉంటూ, వారిలో ఒకరిగా ఉండటం వల్లే భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించమన్నారు.

# ఇల్లెందు వార్త



## హాత్ సే హాత్ పాదయాత్రను జయప్రదం చేయండి



టేకులపల్లి,ప్రభాతవార్త:
హాత్ సే హాత్ అభియాన్ పాదయాత్రను జయప్రదం చేయాలని మాజి కేంద్ర మంత్రి వర్యులు పోరిక బలరాం నాయక్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కినేని సురేందర్‌రావు స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య దళ్‌సింగ్‌నాయక్, గుండా నరసింహారావు, సొసైటి డైరెక్టర్ ఉల్లోజు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు చెల్లించాలి

టేకులపల్లి,ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు గౌరవ వేతనం 3వేల రూపాయలు చెల్లిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వేతనం చెల్లించాలని ఏఐటియుసి మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఇల్లెందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియానాయక్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ప్రతి విద్యార్థికి 25 రూపాయలు చెల్లించి కార్మికులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కార్మికులను ఆదుకోవాలని విజయలక్ష్మి కోరారు. కార్యక్రమంలో గుగులోత్ రాంచందర్, మధ్యాహ్న భోజన కార్మికులు పుష్ప,లలిత, శారధ, నాగు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశాల పరిశీలన



టేకులపల్లి, ప్రభాతవార్త:
మండలంలో నూతనంగా నిర్మిస్తు న్న హరిప్రియ ఫౌండేషన్ ఉచిత వైద్యశాలను జిల్లా వైద్యాధికారి గుగులోత్ రవిబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ హరిసింగ్‌నాయక్‌ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసి బాలకృష్ణ,రవి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోమ్మెర్ల వరప్రసాద్,బయ్యారం మండల అధ్యక్షుడు తాతాగణేష్, టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలునాయక్, బానోత్ రామానాయక్, కిషన్‌నాయక్, బర్మావత్ శివకృష్ణ, దళపతి శ్రీనివాసరాజు,జాటోత్ నరేష్, బానోత్ నాగేందర్, జెకె శ్రీను, బబ్లు, గుగులోత్ కృష్ణ, ఆంతోటి రాకేష్, కాలే అభినయ్ పాల్గొన్నారు.

# అసక్తి ఉంటే అవకాశం కలిసోస్తుంది



టేకులపల్లి, ప్రభాతవార్త:
కష్టించి పనిచేసే యువతకు తను పనిచేసే పనిపై అసక్తి ఉంటే అవకాశాలు అవే కలిసోస్తాయని ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియహరిసింగ్‌నాయక్ అన్నారు. శనివారం టేకులపల్లిలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమే మాట్లాడుతూ నేటి యువత కష్టించి పనిచేసే గుణాన్ని అలవర్చుకుంటు పాడి పరిశ్రమ(గోశాల)పై కూడా మక్కువ చూపాలని పాడి పరిశ్రమ ద్వారా రైతుకు పేరుగుతున్న బాల బాలికలకు ఎంతో మేలు చేసినవారు అవుతారని అన్నారు. పాడి పరిశ్రమ నెలకోల్పడం ద్వారా రైతుతో పాటు వారికి కూడా ఎంతో ఆదాయం చేకురుతుందని పాడిపరిశ్రమపై మక్కువతో జీవితంలో రాణించిన వారిని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు రావాలని పాడి పరిశ్రమపై అసక్తి ఉన్న యువతకు సబ్సిడితో కూడిన రుణాలు ఉన్నాయని అన్నారు.

**కష్ట జీవనం ఆరోగ్య కరం ..**

టేకులపల్లిలో ఇల్లందు శాసనసభ్యులు బానోత్ హరిప్రియ బానోత్ మోహన్ మీర్చితోటలో ఒక పూట కూలీగా మారారు. ప్రస్తుత జీవన విధానంలో పట్టణ వాసులతో పాటు పల్లె వాసులు కూడా మారుతున్న టెక్నాలజికి అనుగుణంగా సుఖమయ జీవితానికి అలవాటు పడి ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారని 24గంటల జీవన విధానంలో కనీసం 4 నుంచి 8 గంటలైన శరిరానికి కండల కదలికలను తెచ్చే దృఢమైన పనులను చేస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు కరమని తనకు చిన్ననాటి నుండి కూడా చేసు పనులపై అసక్తి ఉన్నదని అన్నారు.గతంలో వ్యవసాయం చేసుకోవాలంటే నీరు సరఫరా అన్నదాతలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోనే వారన్నారు. సకాలంలో పంటలు పండక దిగాలు చెందేవారని నేటు పాటి పంటలు పచ్చని పైర్లతో తెలంగాణ సస్యశ్యామలంగా మారిందన్నారు. నేడు తెలంగాణ దేశానికి దిక్సూచిగా ఉందన్నారు. రైతుల పక్షపాతి సీఎం కేసిఆర్ అన్నారు. రైతులతో మిర్చి పంటలను కోస్తూ వారితో కష్టసుఖాలను పంచుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజి చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, రవి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోమ్మెర్ల వరప్రసాద్,బయ్యారం మండల అధ్యక్షుడు తాతాగణేష్, టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలునాయక్, బానోత్ రామానాయక్, కిషన్‌నాయక్, బర్మావత్ శివకృష్ణ, జాటోత్ నరేష్, బానోత్ నాగేందర్, జెకె శ్రీను, బబ్లు, గుగులోత్ కృష్ణ, ఆంతోటి రాకేష్, కాలే అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేటీకరణకు బీఆర్ఎస్ సహకారం: జనక్‌ప్రసాద్



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
సింగరేణి ప్రయివేటీకరణకు ప్రత్యక్షంగా పరోక్షంగా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి సహకరిస్తుందని అందులో బాగంగానే ప్రభుత్వ రంగసంస్థ అయిన సింగరేణి నేడు ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి పోతుందని ఐఎన్‌టీయూసీ కేంద్ర సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2015వ సంవత్సరంలో పార్లమెంట్‌లో ప్రయివేటీకరణకు వీలుగా ప్రవేశపెట్టిన ఎంఎంటీఆర్ బిల్లుకు బీఆర్ఎస్ ఎంపీలు ఎందుకు మద్దతు తెలిపారని ప్రశ్నించారు. ఆనాడు ఆ బిల్లును రాష్ట్ర ఎంపీలు వ్యతిరేకిస్తే నేడు ఈ గత్యంతరం పట్టేదా అని అన్నారు. ఢిల్లీలో భాజపా ప్రభుత్వానికి అనుకూలంగా అన్ని బిల్లులకు ఊ అంటూ మద్దత్తు తెలుపుతూనే నేడు రాష్ట్రంలో అదే భాజపాపై విమర్శలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతున్న విషయాన్ని అందరూ గమనిస్తు న్నారని విమర్శించారు. సింగరేణి ప్రయివేటీక రణలో బాగంగా ఆక్షన్‌కు ముందు రాష్ట్ర సీఎం కన్‌సండ్ తప్పని సరిగ ఆ విషయంలో సీఎం ఏం చేశారని ప్రశ్నించారు. అంతే కాదు కేవోసీ, జీడీకే, ఇందారం, భూపాలపల్లితో కాంట్రాక్టుల చేతుల్లోకి పోగా నేడు ఇల్లెందులో ప్రారంభమయ్యే ఉపరి తల గనిని సైతం ప్రయివేటు పరం చేసేందుకు ఎందుకు ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. రూ.వందల కోట్లు సింగరేణి ఖర్చుచేసి నిర్మించిన ప్రాజెక్టులతో నేడు కాంట్రాక్టర్లు సులువుగా బొగ్గును వెలికితీస్తూ రూ.వందల కోట్లు ఆర్జిస్తున్నారన్నారు. అంతే కాదు కోయగూడెం ఓసీకి సంబందించిన అరబిందో కంపెనీ కేసీఆర్ చుట్టాలదే అని విమర్శించారు. అంతే కాకుండా కేవోసీలో కాంట్రాక్టర్లు ఓర్‌మెన్ల విధుల సమ యాలను మారుస్తూ ఇబ్బందులకు గురిచేస్తు న్నారన్నారు. ఇండ్రస్టియల్ యాక్టు 9ఏను సైతం పట్టించుకోకుండా ఇష్టానుసారంగా విధులకు పిలిపించుకోవడం బట్ట చూస్తుంటే కార్మికులకు రక్షణ కరువైందన్నారు. అంతే కాకుండా దేశంలో ప్రస్తుతం ఉన్న బొగ్గునిల్వలను పూర్తిగా వినియోగంచకుండా 8శాతం బొగ్గును ఇంపోర్టు చేసుకుంటున్నారని ఇక్కడ టన్ను బొగ్గు రూ.3800 ఉంటే విదేశాల నుంచి ఇంపోర్టు చేసుకుంటున్న బొగ్గు టన్నుకు రూ.24వేలు ఉందని అంత అవసరం ఎందుకని ప్రశ్నించారు. కేవలం కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతూ కమిషన్లకై ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో అన్ని రంగాలను ప్రయివేటు పరం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. ఇక రాష్ట్రంలో కొత్త గనుల ఏర్పాటులో చొరవ చూపని ముఖ్యమంత్రి పక్క రాష్ట్రాల్లో కొత్త గనుల ఏర్పాటుకు కృషి చేస్తాననడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రానికి చేతకాకపోతే బయ్యారం ఉక్కును సింగరేణి సహాయంతో ప్రారంభిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఆ ఊసే లేకుండా నేడు మాత్రం బీఆర్ఎస్‌ను గెలిపిస్తే విశాఖ ఉక్కును కాపాడుతామంటూ ప్రగల్బాలు పలకడం ఎంత వరకు సమంజసమో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, కేంద్ర నాయకులు శంకర్‌నాయక్, బ్రాంచి సెక్రటరీ అన్వర్, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ధళ్‌సింగ్, నాగభూషణం, కన్నయ్య, బాలకృష్ణ, ఆదినా రాయణ, జాఫర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వ్యాఖ్యలు హాస్యాస్పదం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
ఇల్లెందు మండలపరిధిలోని విజయలక్ష్మినగర్ పంచాయితీ ఉందనే విషయం ఎమ్మెల్యేకు గుర్తుందా అంటూ ఎంపీటీసీ పూనెం సురేందర్ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్స రా లలో కనీసం పంచాయితీకి సంబందించి ఒక్క రూపాయి నిధులను సైతం వెచ్చించకపోగా స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ సమస్యలను తన దృష్టికి తీసుకురాలేదని వ్యాఖ్యానించడంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని విమర్శించారు. కేవలం పంచాయితీ నిధులు, జడ్పీ చైర్మన్ నిధులతో పంచాయితీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. పంచాయితీ పరిధిలో రహదారులు, డ్రైన్లు, హైస్కూల్ ప్రహరీగోడ, రూ.16లక్షలతో హెల్త్‌సబ్‌సెంటర్ నిర్మాణం, కోరం కనకయ్య సహకారంతో 30 ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. చేపట్టిన అభివృద్ధిపనులకు సంబందించి ఎమ్మెల్యే ఒక్కపైసా కూడా ఇవ్వకపోగా నిధులన్నీ నావే అని చెప్పుడం విడ్డూరంగా ఉందని అన్నారు. జడ్పీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ కాదా బీఫాం ఇచ్చినంత మాత్రాన ఎమ్మెల్యే చుట్టూ తిరగాలా అని ప్రశ్నించారు.

# పేటలో ఎంపి నామా సుడిగాలి పర్యటన





**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు శనివారం అశ్వారావుపేటలో సుడిగాలి పర్యటన చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించి 37 మంది లబ్దిదారులకు మంజూరి కాబడిన రూ.13లక్షల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావుతో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నామా మాట్లాడుతూ మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. కెటిఆర్ సారథ్యంలో శరవేగంగా పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అనంతరం పలు కుటుంబాలను నామా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## ఎంపి నామా సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక



**దమ్మపేట, జనవరి 28 ప్రభాతవార్త:** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు సమక్షంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దిశ కమిటి సభ్యుడు, మండలపల్లి ఉప సర్పంచ్ గారపాటి సూర్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలోని నల్లకుంటకు చెందిన న్యాయవాది సోడె వెంకట్, అద్దంకి మధులు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ క్రమంలో వెంకట్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితుడనై పార్టీలో చేరినట్లు వెల్లడించారు. ఎంపి నామా నాగేశ్వరావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు భారతదేశానికి ఆదర్శమని జాతీయ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించనున్న బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నందుకు సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లమల వెంకటేశ్వరావు, సింహాద్రి యాదవ్, కనపర్తి ధర్మారావు, చింతలచెరువు భాగ్యరాజు, పుల్లారావు, నందికోల రామారావు, అయినంపూడి సంతోష్, తోట గోపి, ఎడవల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రూ.1లక్ష రుణమాఫీ చేయాలి



**దమ్మపేట, జనవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.1లక్ష రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి నేటి వరకూ అమలు కాలేదని తక్షణం రైతులకు లక్షరూపాయల రుణమాఫీ చేయాలని సిపిఐ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు డిమాండ్‌చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో తంగెళ్ళమూడి శివకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితబంధు దళితులందరికి ఇవ్వాలని, ఇళ్ళ స్థలాలు ఉన్నవారికి రూ.6లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ పార్టీలో ఉంటూ సిపిఐ పార్టీకి ద్రోహం చేసి సిపిఐ పార్టీ దిమ్మెను ధ్వంసం చేసిన పండూరి వీరబాబును పార్టీ నుండి బహిష్కరించడం జరిగింది కావున సిపిఐ పార్టీ సానుభూతి పరులు గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె దస్తగిరి, బెజవాడ రాము, బత్తుల సాయి, దొంగ లక్ష్మీనారాయణ, శివన్నారాయణ, విజయలక్ష్మి, కృష్ణవేణి, శాంతి, జాన్‌బి, కృష్ణవేణి, సంకుపాక ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే 24 గంటల విద్యుత్: నాగమణి



**దమ్మపేట, జనవరి 28 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం పేరుకే 24గంటల విద్యుత్ అని గొప్పలు చెప్పుకుంటుందని కనీసం 8,9 గంటలు కూడా పూర్తిగా ఇవ్వడం లేదని టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి ఎద్దేవా చేశారు. శనివారం మండలంలోని ముష్టిబండ గ్రామంలో కూకలకుంట నాగబాబు ఇంటి వద్ద జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం 8 సంవత్సరాలు పూర్తి అయిందని వ్యవసాయానికి కనీసం 9గంటలు కూడా విద్యుత్ ఇవ్వడంలేదన్నారు. ఇంకా కరెంట్ బిల్లుల పేరిట వేలకు వేలు బిల్లులు ఇచ్చి సామాన్యుడిని నడ్డి విరుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి సత్యప్రసాద్, కొమరం ప్రసాద్, చీకటి శ్రీనివాసరావు, ఎస్‌కె షుకూర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో అభివృద్ధి పనులు శంకుస్థాపన





**పినపాక ప్రభాతవార్త:** ప్రభుత్వ విప్, శాసనసభ్యులు రేగా కాంతారావు శనివారం మండలంలో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలలో పనులు ప్రారంభించారు. మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల నూతన భవనం పనులను ప్రారంభించారు. ప్రభుత్వ కళాశాలను సందర్శించి కళాశాల విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. రేగా మాట్లాడుతూ.. కేసీఆర్ రాష్ట్ర ప్రజల సంక్షేమ కోసం, ముఖ్యంగా మహిళా సాధికారత కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. మహిళాలు భద్రత కోసం ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటున్నారని అన్నారు. ప్రైవేటు వైద్యశాలలక తగ్గకుండా మారుమూల గ్రామాలలో సైతం ప్రభుత్వ వైద్య సేవలు అందించడం కోసం పేదలకు మెరుగైన వైద్యం అందించే ఆలోచనతో ఎన్నో వందల కోట్లు వచ్చి వైద్య పరికరాలను అందుబాటులో తీసుకొచ్చారని, ప్రతి జిల్లాకి ఒక మెడికల్ కాలేజీ మంజూరు జరిగింది అన్నారు. విద్యార్థుల ప్రభుత్వ పాఠశాల, కళాశాలలోల మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో నిపుణులు అయిన ఉపాధ్యాయులు చేత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు రాష్ట్రానికి మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు పగడాల సతీష్‌రెడ్డి, పోలిశెట్టి సత్తిబాబు, ఆత్మకమిటీ చైర్మన్ పోనుగోటి భద్రయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచులు గొగ్గాల నాగేశ్వరావు, ఎంపీటీసీ చింతావంటి సత్యం, పార్టీ సీనియర్ నాయకులు కొల్లేటి భవానిశంకర్, దాట్ల వాసుబాబు, కొండేరు రాము, పొనుగోటి కామేశ్వరావు పాల్గొన్నారు.

**-నూతన వధూవరులను ఆశీర్వదించిన రేగా**

మండలంలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్‌లోని జివిఆర్ ఫంక్షన్ హాల్‌లో సత్యనారాయణ, జ్యోతి దంపతులకు కుమారుడి వివాహ వేడుకకు హాజరై వినయ్,కుమార్ స్వాతిలను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడెంలో 2వ రోజు బాలికలకు శిక్షణ



**దమ్మపేట, జనవరి 28 ప్రభాతవార్త:** భద్రాచలం ఐటిడిఎ ఆధ్వర్యంలో మండల పరిధిలోని డి గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న వాయిస్ 4 గర్ల్స్ శిక్షణ కార్యక్రమం 2వ రోజు కొనసాగింది. కాగా ఈ కార్యక్రమాన్ని ప్రాజెక్టు ఆఫీసర్ శనివారం సందర్శించారు. ఈ కార్యక్రమం వలన బాలికలు చైతన్యం చెందితే ప్రపంచాన్ని శాశించే స్థాయికి మన దేశం చేరుకుంటుందన్న ధ్యేయంతో ఐటిడిఎ ద్వారా అవగాహన సదస్సు జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణలో కౌమార దశలో ఉన్న బాలికలకు క్లిష్టమైన జ్ఞానం, జీవన నైపుణ్యాలు కలిగిన విషయాలను తెలిపారు. ఈ సదస్సు ఫిబ్రవరి 5 వరకూ పాఠశాలలో జరుగుతుందని ఐటిడిఎ పిఓ గౌతమ్, డిడి రమాదేవి, ఎటిడిఓ చంద్రమోహన్, ఓసిడిఓ అలివేలు మంగతాయారుల ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక లింగ అసమానతలను నిర్మూలించే విధంగా ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 384 మంది విద్యార్థినిలు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ



**అశ్వారావుపేట రూరల్, జనవరి 28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ వేడుక శనివారం వైభవోపేతంగా జరిగింది. భక్తజన సందోహం మధ్య ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ వేడుకను వేదమంత్రాల నడుమ నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం జరిపారు. కాగా ప్రతిష్ఠ వేడుకల్లో ఎంపి నామా నాగేశ్వరావు, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## మిగులు భూములు వ్యవసాయ కార్మికులకు పంచాలి



**అశ్వారావుపేట టౌన్, జనవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న మిగుల భూములు వ్యవసాయ కార్మికులకు పంచాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ 57సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని, నేడు వ్యవసాయ కార్మికులు దుర్భర పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని వారికి భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె ప్రభాకర్, వాసం బుచ్చిరాజు, కంగాల భూలక్ష్మి, గొంది లక్ష్మణరావు, కంగాల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# సేవతోనే సంతృప్తి: మురళీకృష్ణ

వైరా, జనవరి28,(ప్రభాతవార్త): సమాజంలో పేదలకు నిరుపేదలకు సహాయం అందించినప్పుడు సంతృప్తి ఉంటుందని ఫాస్ట్ జిల్లా గవర్నర్ కాపా మురళీకృష్ణ పేర్కొన్నారు. సేవా దృక్పధాన్ని ప్రతిఒక్కరూ అలవరచుకోవాలని పేద ప్రజలకు సేవ చేయడం మించిన భాగ్యం వేరేలేదని ఆయన సూచించారు. వైరా లయన్స్‌క్లబ్ గ్రేట్ విజన్ ఆధ్వర్యంలో రూ.1.10లక్షలతో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, చంద్రకళ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించారు. పాత బస్టాండ్‌లో షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన బట్టల షాపు రావిలాల సైదమ్మకు దార్ల రాజశేఖర్ మురళీకృష్ణ సహాయంతో రూ.22వేలు ఆర్ధిక సహాయం అందించారు. అదేవిధంగా తోపుడు మండిని నిరుపేద వ్యాపారికి రూ.10వేలతో అందించారు. హైస్కూల్‌లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు రెండు సైకిళ్ళను అందజేశారు. పేద విద్యార్థికి లాప్‌ట్యాప్,ఆటో కార్మికుడికి రూ.10వేలు అందజేశారు. అనంతరం మురళీకృష్ణ, చంద్రకళ దంపతులను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. కేక్ కటింగ్ చేసి సభ్యులు పెళ్లిరోజు శుభాకాంక్షలు





తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, సెక్రటరీ రాయపూడి వెంకటేష్, కోశాధికారి మిట్టపల్లి నాగేశ్వరరావు, గ్రేట్ విజన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, కోశాధికారి కిషన్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, ఆర్యవైశ్య జిల్లా మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, మధిర అధ్యక్షులు నర్సింహారావు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు, జిఎస్టీ కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరి మధు, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, జిల్లా కమిటీ సభ్యులు మాదినేని సునీత, నూకల ప్రసాదరావు, కెవి.సుబ్బారావు, చక్రవర్తి, ఏపూరి రాజారావు, పెనుగొండ ఉపేంద్రరావుఉ, కాటేపల్లి రామకృష్ణ, చింతలపూడి వెంకటేశ్వరరావు, ఉయ్యూరి రామకృష్ణ, వుండ్రు వరలక్ష్మి, నాళ్ళ నాగేశ్వరరావు, కొమ్మినేని భారతి, శివప్రసాద్, కాపా గోపాలరావు, కొల్లా రాంబాబు, అబ్బూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 28

పోడు భూములపై గిరిజనులకు హక్కులు కల్పించాలని ఫిబ్రవరి చివరివారంలో గిరిజన సంఘం 3వ మహాసభలను విజయవంతం చేయాలని గిరిజన సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు సింగరేణి మండలం కారేపల్లిలో శనివారం ఆహ్వాన సంఘ సమావేశాన్ని ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోతు బన్సీలాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలుచేయాలని ఏజెన్సీ గిరిజనుల చిరకాలవాంఛ పోడు భూములకు హక్కులు కల్పించాలని డిమాండ్‌చేసారు. కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్‌లో ఆదివారం జరిగే ఆహ్వాన సంఘ సమావేశంలో ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, మేధావులు పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్‌నాయక్ పాల్గొంటారని చెప్పారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, తేజావత్‌చందర్, పుల్లయ్య, చందర్ పాల్గొన్నారు.

# అన్ని మతాలు, కులాలకు అండగా ప్రభుత్వం ,బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

## కోదండ రామాలయం చైర్మన్, పాలకమండలి ప్రమాణస్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే రాములునాయక్

వైరా, జనవరి28,(ప్రభాతవార్త): వైరా పట్టణంలో మున్సిపాలిటీ 5వ వార్డులో వేంచేసి ఉన్న శ్రీకోదండ రామస్వామి దేవాలయం చైర్మన్, పాలకమండలి సభ్యులు ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ హాజరయ్యారు. ఎమ్మెల్యే పాలకమండల సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవాలయంలో ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్ సమత చైర్మన్, పాలకమండలి సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం కౌన్సిలర్, వర్తకసంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ, స్థానిక ఎమ్మెల్యేగా ఈ ఆలయానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రామాలయంలో ఉన్నసమస్యలను ముఖ్యంగా గాంధిచౌక్ షాపింగ్ కాంప్లెక్స్ ఆర్చి గుర్తించి పలువురు ఎమ్మెల్యేకి వివరించారు.



సానుకూలంగా పరిశీలిస్తానని వార్డు కౌన్సిలర్, స్థానికులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని అన్నారు. పాలకమండలి సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబును ధర్మకర్తల మండలిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, జిల్లా ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు వనమా నూరి, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ఎండోమెంట్ ఈవో ప్రసాద్‌రావు, వైరా మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావుఉ, పట్టణ అధ్యక్షులు దార్ల రాజశేఖర్, లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, భూమాత కృష్ణమూర్తి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నంబూరు మధు, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, స్వాతం సభ్యురాలు నూకల అన్నపూర్ణ, రాయల విజయలక్ష్మి, రాయల అన్నపూర్ణ, కొప్పురావూరి ఝాన్సి, మిట్టపల్లి రాజ్యలక్ష్మి, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, లగడపాటి ప్రభాకర్, పెనుగొండ ఉపేంద్రరావు, రాయపూడి రజిని, వెంకటేష్, ఏలూరు శ్రీనివాసరావు, కొదుమూరి భాగ్యలక్ష్మి, సంగిశెట్టి గోమతి, తోట నాగేశ్వరరావు, వాకుండోతు వీరన్న, రామాలయం మాజీ చైర్మన్లు మిట్టపల్లి వెంకటరమణ, శ్రీనివాసరావు, వై.బుచ్చిరామారావు, ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, వివిధ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నేతలు



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 28

కారేపల్లిలో ఎస్సీ కాలనీలో నూతన దంపతులైన వినీత్, సంధ్యల పెళ్లి వేడుకకు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్‌తో పాటు పలువురు నేతలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో దిశ కమిటి సభ్యులు, సర్పంచ్ బానోతు కుమార , మర్సకట్ల రోశయ్య, డేగల ఉపేందర్, ఆదెర్ల రామారావు తోగర శ్రీను, అరుణ్, జూపల్లి రాము పాల్గొన్నారు

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను అందజేసిన ఎంపి నామా



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 28

సింగరేణి మండలం మాదారం పంచాయతీ గోవిందుతండాకు చెందిన బర్మావత్ ఉదయ్‌కిరణ్‌కు శనివారం ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బర్మావత్‌కోటీకి అందజేసారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం అందజేస్తున్న సిఎం రిలీఫ్ ఫండ్‌ను వినియోగించుకోవాలని కోరారు రాష్ట్రప్రభుత్వం ప్రజలకు మరింత వైద్యసేవలు అందించేందుకు నూతనంగా డాక్టర్లను నియమించటంతో పాటు ప్రజలకు అందుబాటులో పల్లె దవాఖానాలు, ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలు నిర్వారామంగా పనిచేస్తున్నాయన్నారు. కంటివెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కిలారు వెంకటేశ్వర్లు, కోటి పాల్గొన్నారు.

## దేవాలయాల నూతన పాలక మండలి ప్రమాణస్వీకారం



వైరా, జనవరి28,(ప్రభాతవార్త): వైరా కోదండ రామస్వామి దేవాలయం, స్నానాల లక్ష్మీపురం గ్రామం శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం నందు నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది. ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్ సమత ఎండోమెంట్ ఈవో శ్రీకాంత్ ప్రమాణస్వీకారం చేయించారు. నూతన చైర్మన్‌లుగా మిట్టపల్లి సత్యంబాబు, పాలకవర్గ సభ్యులు రాయపూడి వెంకటేష్, ఏలూరు వెంకటేశ్వరరావు, కొదుమూరి భాగ్యలక్ష్మి, సంగిశెట్టి గోమతి, తోట నాగేశ్వరరావు, వాంకుడోతు వీరన్న, ధర్మకర్తలుగా ప్రమాణస్వీకారం చేశారు. మండలంలోని స్నానాల లక్ష్మీపురం రామలింగేశ్వరస్వామి దేవాలయం చైర్మన్‌గా చింతనిప్పు రాంబాబు, పాలకవర్గ సభ్యులుగా చుండూరు రవి,కొరివి పద్మ, ధూళిశెట్టి గోవిందరావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, మట్టూరి శ్రీనివాస్, ధర్మకర్తలుగా ప్రమాణస్వీకారం చేశారు.

## ఎసిడి డెవలప్‌మెంటు చార్జిలను ఉపసంహరించుకోవాలి

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 28



విద్యుత్‌వినియోగదారులకు ఎసిడి డెవలప్‌మెంట్ చార్జీల పేరుతో విధించిన అదనపు భారాన్ని రద్దు చేయాలని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ అన్నారు కారేపల్లిలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పిన తెలంగాణ ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని ఈనెల 30న ఎడిఇ కొత్తలింగాల సబ్‌స్టేషన్ ముందు నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం ఒక్కటే విద్యుత్ ఇస్తున్నామని చెప్పే అధికార పార్టీ నేతలు ఇపుడు మాట్లాడటం లేదన్నారు. ఏ సమయంలో కరెంటు వస్తుందో విద్యుత్ అధికారులకే తెలియడం లేదని, కేవలం 6 గంటల సమయం మాత్రమే పాక్షికంగా కరెంటు సరపరా జరుగుతుందన్నారు. నిరసన కార్యక్రమానికి భారీ సంఖ్యలో రైతులు ప్రజలు హాజరు కావాలని కోరారు.

# ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న అడవిమల్లెల గ్రామం

**- శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర**

*పెనుబల్లి, జనవరి 28, (ప్రభాతవార్త)*

ప్రత్యక్ష దైవం శ్రీ కలియుగ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠ నిర్వహించుకోవడంతో



అడవిమల్లెల గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మండల పరిధిలోని అడవిమల్లెల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ విగ్రహ ధ్వజ శిఖర ప్రతిష్ఠ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన సత్తుపల్లి శాసనసభ్యులు



సండ్ర వెంకట వీరయ్యకు గ్రామ ప్రజలు, ఆలయ పెద్దలు, పూర్ణకుంభంతో, మేళతాళాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎమ్మెల్యే సండ్రకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీ వేంకటేశ్వరస్వామి భజన మందిర నిర్మాణానికి సహకారంగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర



వెంకట వీరయ్య రూ. 10 లక్షలు అందజేయటం పట్ల ఆలయ పెద్దలు, గ్రామ ప్రజలు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యను శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ గ్రామం సుభిక్షంగా, సంతోషాలతో ప్రతి ఒక్కరూ ఉండాలని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి విగ్రహ ఆలయ ప్రతిష్ఠ గావించడం శుభపరిణామం అని, ఈ కార్యక్రమానికి తమ వంతు సహాయ



సహకారాలు అందించగా, కార్యక్రమంలో భాగస్వామిని చేయడం ఆనందకరమైన విషయం అన్నారు. ఈ సందర్భంగా అడవిమల్లెల సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్ దంపతులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కలకొడిమ శివాలయంలో ఎన్నారై అక్షయ్ ప్రత్యేక పూజలు

**- రూ. 3 లక్షల భారీ విరాళం అందజేత - అక్షయ్‌ను సన్మానించిన జడ్పిటీసీ ప్రమీల, గ్రామస్తులు**

*తల్లాడ, జనవరి 28, (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని కలకొడిమ రామాలయం, శివాలయంలో ప్రముఖ ఎన్నారై దిరిశాల అక్షయ్ ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు సోదరుడు, ప్రభుత్వ ప్లీడర్ (జీపీ) దిరిశాల కృష్ణారావు, శ్రీలక్ష్మి దంపతుల కుమారుడు అక్షయ్ అమెరికాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగంలో స్థిరపడ్డారు. ఈ సందర్భంగా అమెరికా నుండి స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా శనివారం రథసప్తమి పర్వదినం కావడంలో స్థానిక కలకొడిమ ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజ



కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి మూడు లక్షల విరాళం ప్రకటించి అందించారు. విరాళాలు అందించిన సందర్భంగా జడ్పిటీసీ దిరిశాల ప్రమీల, ఆలయ కమిటీ చైర్మన్ దిరిశాల దాసురావు దంపతులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తుల వారిని శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఇంత భారీ మొత్తంలో విరాళం ప్రకటించిన అక్షయ్‌ను జడ్పిటీసి దంపతులతో పాటు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు హసన్, కుటుంబరావు, సూరయ్య, ఎంపీటీసీ వెంకటేశ్వరరావు, రామారావు, ఐతమ్ రాజు, బ్రహ్మచారి, వడ్డే వెంకటేశ్వరరావు, మమత, కృష్ణవేణి, హైమావతి, రేణుక, కోటేశ్వరరావు, పుల్లయ్య, బుల్లిబాబు, వెంకటేశ్వరరావు, బండి మోహన్‌రావు, సత్యనారాయణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణం కేవలం ఆర్టీసీతోనే సాధ్యం

*తల్లాడ, జనవరి 28, (ప్రభాతవార్త)*

సురక్షిత ప్రయాణం కేవలం ఆర్టీసీతోనే సాధ్యం అని, సురక్షిత ప్రయాణానికి ఆర్టీసి బస్సులలో ప్రయాణించి, అందరూ ఆర్టిసిను ఆదరించాలని సత్తుపల్లి డిపో టిఐ 3 అలీ, ఎంపిడిఓ రవీందర్‌రెడ్డి కోరారు. శనివారం మండల పరిధిలోని మల్లారం గ్రామపంచాయితీలో సర్పంచ్ దుగ్గిదేవర సామ్రాజ్యం అధ్యక్షతన జరిగిన ప్రజల వద్దకు ఆర్టిసి, దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్ మేళా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ దూరాలను దగ్గర చేస్తూ మీ అవసరాలకు ఆసరాగా 90 ఏళ్ళుగా సురక్షిత సేవలు అందిస్తూ మీ సేవలు గెలుచుకున్న ఆర్టిసిను ఆదరించాలని కోరారు. ఆర్టిసి అనేక రాయితీలను అందిస్తుందని, ఉచిత బస్ పాస్‌లు, 1వ తరగతి నుండి 10వ తరగతి చదివే బాలికలు 18 సంవత్సరాల్లోపు వారికి, ఒకటి నుండి ఏడవ తరగతి చదివే బాలురు 12 సంవత్సరాల్లోపు వారికి, దివ్యాంగులకు 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లు, వీటితో పాటు డయాలసిస్ పేషెంట్లకు ఉచిత బస్‌పాస్‌లు అందిస్తున్నట్లు



తెలిపారు. శిక్షణ కలిగిన డ్రైవర్లు ఉండటం వలన ఆర్టీసీలో సురక్షిత ప్రయాణం సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామ్రాజ్యం, ఎంపిఓ శ్రీదేవి, పంచాయతీ సెక్రటరి శీలం తిరుపతిరెడ్డి, ఆర్టిసి సిబ్బంది కిన్నెర ఆనందరావు, సంసోన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీహెచ్‌పీని సందర్శించిన సింగరేణి ఏరియాల ఇంజనీర్ల బృందం

*సత్తుపల్లి, జనవరి 28, (ప్రభాతవార్త):*

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్‌కాస్ట్‌లో కిష్టారం సమీపంలోని అత్యాధునిక టెక్నాలజీతో సమంతా కంపెనీచే నూతనంగా నిర్మించిన కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (సీహెచ్‌పీ) ని కొత్తగూడెం సింగరేణి ఏరియా ఏజీఎం (సివిల్) టి. సూర్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం సింగరేణిలోని ఏరియాల ఇంజనీరింగ్ అధికారుల బృందం పరిశీలించింది. సింగరేణిలోని ఎక్కడా నిర్మించనటువంటి అత్యంత ఆధునిక టెక్నాలజీతో ప్రప్రథమంగా సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో రూ. 400 కోట్లతో నిర్మించిన ఈ సీహెచ్‌పీని సింగరేణిలోని ఏరియాలకు చెందిన ఇంజనీరింగ్



అధికారులు పరిశీలించారు.

సమంతా కంపెనీచే నిర్మించిన సీహెచ్‌పీ మరియు సైలో, బంకర్లు, గ్యాంట్రీలను ఇంజనీరింగ్ అధికారుల బృందం పరిశీలించి నిర్మాణాల తీరు పట్ల ఇంజనీరింగ్ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎం గోలేటి సతీష్‌బాబు, శ్రీరాంపురం డిజిఎం జి. శివరావు, పి. నాగేశ్వరరావు, రామంగుండం 2 ధనుంజయ్, రామగుండం 3 ఎస్ఇ పద్మరాజు, రామగుండం -2 ఈఈ వినయ్‌సాగర్, ఎంఎం డిజిఎం శ్రీనివాసులు, జేవీఆర్ ఓసీ ఇంచార్జి ప్రాజెక్టు అధికారి ఎంవి నర్సింహారావు, జేవీఆర్ ఓసీ ఎస్ఇ (సివిల్) ఎస్‌కె. మదీనాపాషా, ప్రాజెక్టు ఇంజనీర్ లక్ష్మణమూర్తి, సీహెచ్‌పీ ఇంజనీర్ వి. కృష్ణయ్య, జేఇ (సివిల్) టి. వెంకటేశ్వరరావు, ఇంజనీర్ల బృందం వెంట ఉన్నారు.




## వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్‌గా గుర్రం

*కల్లూరు, జనవరి 28, (ప్రభాతవార్త)*



కల్లూరు శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్‌గా కల్లూరు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి గుర్రం వెంకటేశ్వరరావు (శ్రీను) ఎంపికయ్యారు. శనివారం సాయంత్రం దేవాదాయ శాఖ కమీషనరేట్ కార్యాలయం నుంచి ధృవీకరణ పత్రం అందింది. సభ్యులుగా బొడ్డు కృష్ణ, మల్లాది బసవయ్య, అజ్మీర జమలయ్య, ఎనుగుల రాంబాబు, డి. అలివేలు, ఇల్లూరి దుర్గలు ఎంపికయ్యారు. త్వరలో ప్రమాణ స్వీకారం జరగనుంది. ఈ సందర్భంగా చైర్మన్ గుర్రం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తనను చైర్మన్‌గా ఎంపిక చేయడంతో కృషిచేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


## సుఖవ్యాధులపై అవగాహన

*కల్లూరు, జనవరి 28, (ప్రభాతవార్త)*



చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో శనివారం కల్లూరులో యువతకు, వాలంటీర్లకు సుఖ వ్యాధులపై శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా లింక్ వర్కర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్, టిబి, ఎస్టిఐ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. హెచ్ఐవి ఎలా వస్తుంది, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. ఎవరు కూడా అక్రమ సంబంధాలు పెట్టుకోకూడదని, తప్పనిసరి పరిస్థితుల్లో కండోమ్స్ వాడాలని సూచించారు. హెచ్ఐవి సోకిన వారు ఉచితంగా మందులు పొంది సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ప్రతి గర్భిణి స్త్రీ తమ జీవిత భాగస్వామితో ప్రభుత్వ ఆసుపత్రిలో పిపిటిసిటి కేంద్రానికి వెళ్ళి అన్ని పరీక్షలతో పాటు హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. హెచ్ఐవి వచ్చిన వారి పట్ల వివక్ష చూపరాదని అన్నారు. మరింత సమాచారం కోసం 1097 టోల్ ఫ్రీ నెంబర్ ఫోన్ చేసిన హెచ్ఐవి గురించి తెలుసుకోవాలని ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్య పరిశుభ్రత కలిగి ఉండాలని అవగాహనలో తెలిపారు.

## రథసప్తమి ప్రత్యేక పూజలు



*తల్లాడ, జనవరి 28, (ప్రభాతవార్త)*

మండల కేంద్రమైన తల్లాడలోని వెంకట పద్మావతి ఆలయం నందు రథ సప్తమి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనుమోలు కృష్ణారావు, సంబూరి నారాయణరావు, గుర్రం శేషగిరిరావు, జవ్వాది నగేష్, చిన్న పూజారి, మహిళలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సండ్ర

*సత్తుపల్లి, జనవరి 28, (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన తేళ్లూరి వెంకటేష్, పుష్పావతి దంపతుల కుమార్తె మధులత, వంశీకృష్ణల వివాహ వేడుకకు సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే సండ్ర వెంట ఆత్మ కమిటీ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు తుంబూరు కృష్ణారెడ్డి, గంగారం పీఏసీఎస్ అధ్యక్షులు మందపాటి వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ దేశిరెడ్డి రంగారెడ్డి, ముద్దనూరు గ్రామ సర్పంచ్ అంబేద్కర్, కొండ్రుపాడు సర్పంచ్ శేఖర్, గ్రామ నాయకులు యలమంచి ఉమా మహేశ్వరరావు, పాకలపాటి శ్రీను, బాలకృష్ణారెడ్డి, వంకలపాటి అప్పారావు, గోపి, సురేష్, వెంకటరెడ్డి, దామెర్ల రామారావు, ఈశ్వర్ తదితరులున్నారు.

## ఉప్పల శారద ఆధ్వర్యంలో మహిళలకు చీరలు, సర్టిఫికెట్లు పంపిణీ

**కామేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల కేంద్రంలో మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు ఉప్పల శారద సహకారంతో గిరిజన మోర్చా రాష్ట్ర కన్వీనర్ భూక్యా శ్రీను ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టుమిషన్ కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలకు శనివారం సర్టిఫికెట్లు, చీరలను పంపిణీ చేశారు.అనంతరం శారద మాట్లాడుతూ అందుబాటులో నెలకొల్పిన ఉచిత కుట్టుశిక్షణ కేంద్రంను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మహిళలు నైపుణ్యంను పెంపొందించుకుని రాణించుటకు శిక్షణ కేంద్రం ఎంతగానో దోహదపడుతుందన్నారు. మహిళలను ప్రోత్సహించుటకు ప్రోత్సహకాలను కూడా అందజేస్తున్నందున వినియోగించుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మహిళలు ఆత్మవిశ్వాసంతో స్వయం సమృద్ధిని సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనర్ కామా భవాని, ఉష, కోటేశ్వరరావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## బాల కార్మికునితో పని చేయిస్తున్న ఇటుక బట్టి యజమానిపై కేసు నమోదు

**కామేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:**

బాల కార్మికునితో పని చేయిస్తున్న ఇటుక బట్టి యజమానిపై పోలీసులు కేసు నమోదు చేసిన సంఘటన కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్డు సమీపంలో శనివారం చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు హెడ్ కానిస్టేబుల్ జె.రవి కథనం మేరకు ఇలా ఉన్నాయి....ఇటుక బట్టి యజమాని బాల కార్మికునితో పనులు చేస్తుండటంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా ఖమ్మం రూరల్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చల్ల వెంగమ్మ, టీం సభ్యులతో విచ్చేసి గుర్తించారు.నిబంధనలకు విరుద్దంగా బాల కార్మికునితో ఇటుక బట్టిలో పనులు చేయిస్తున్న చల్లా కృష్ణపై చర్యలు తీసుకోవాలని లేబర్ ఆఫీసర్ వెంగమ్మ, స్మైల్ టీం సభ్యులు ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై రావుఫ్, సిబ్బంది ఆదినారాయణ, సుమలత కోరారు.లేబర్ ఆఫీసర్ ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.దీంతో ఇటుక బట్టి యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రవి తెలిపారు.

## నిధులను మంజూరు చేయండి... అభివృద్ధికి తోడ్పడండి...

**కామేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:**

నిధులను మంజూరు చేసి పంచాయితీ అభివృద్ధికి తోడ్పడాలని కామేపల్లి మండలం ఊట్కూరు ఎంపీటీసీ ఏపూరి హేమమాలిని, సర్పంచ్ కోడెం సులోచన ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్‌ను శనివారం కోరారు.గ్రామ పంచాయితీ కార్యాలయం నుండి స్మశాన వాటిక వరకు వెళ్ళే మెటల్ రోడ్డుకు సైడ్ వాల్స్‌ను నిర్మించాలని, గ్రావెల్‌ను పోసేందుకు నిధులను మంజూరు చేయాలని కోరారు.అదే విధంగా జోగ్గూడెం హనుమాన్ టెంపుల్ నుండి అంగడి రేవు వరకు ఫార్మేషన్, మెటల్ రోడ్డు నిర్మాణానికి కూడా నిధులను మంజూరు చేయాలని కోరారు.ఊట్కూర్ స్టేజి నుండి గ్రామంలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వరకు నూతనంగా పైపులైన్ మంజూరు చేసి నీటి సమస్యను తొలగించాలని కోరారు.ఆయా సమస్యల పరిష్కారానికై ఎమ్మెల్యేను కలిసి 2021 ఫిబ్రవరి 16న లిఖిత పూర్వకంగా కూడా విన్నవించిన్నట్లు వారు తెలిపారు.ఇకనైనా ఆయా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని, నిధులను మంజూరు చేసి అభివృద్ధికి తోడ్పడాలని మరోసారి వారు ఎమ్మెల్యేను కోరారు.



## 30న జరిగే ధర్నాను జయప్రదం చేయండి



**కామేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:**

ఏసీడి, డెవలప్‌మెంట్ ఛార్జి పేరుతో ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం మోపుతున్న విద్యుత్ అదనపు భారాన్ని రద్దు చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కామేపల్లి, కారేపల్లి సంయుక్త మండలాల కమిటీ కార్యదర్శి ఎన్‌వి రాకేస్ శనివారం డిమాండ్ చేశారు.పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న కామేపల్లి మండలం కొత్తలింగాల సబ్ స్టేషన్ ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని వినియోగదారులు,ప్రజలు,పార్టీ శ్రేణులు,రైతులను కోరారు.ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## 31న విద్యుత్ సమస్యలపై నిరసన

**మహబూబాబాద్ రూరల్, జనవరి 28, ప్రభాతవార్త:**

రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కోసమని విద్యుత్ మండలి చేస్తున్న బలవంతపు నగదు వసూళ్లపై ఈ నెల 31న విద్యుత్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టటం జరుగుతుందని ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న శనివారం ఒక ప్రకటన తెలిపారు.

## భద్రకాళి అమ్మవారిని సతీసమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్



**మహబూబాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:**

రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ భద్రకాళి అమ్మవారిని సతీసమేతంగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ దంపతులు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు పూర్ణ కుంభంతో ఆలయ అర్చకులు స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఎల్లప్పుడు వారికి అండగా ఉంటూ నిరంతరం ప్రజాసేవకు నా జీవితాన్ని అంకితం చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే వెంట యువజన నాయకులు యాళ్ల మురళీధర్ రెడ్డి, కార్పోతుల సుమన్, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా ఫెన్షన్లకు ధరఖాస్తు చేసుకోవాలి

**మహబూబాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:**

గతంలో భర్త ఆసరా ఫెన్షన్ తీసుకుంటూ మరణిస్తే వారి భార్యకు ఆసరాగా ఉండేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం మేరకు ఆసరా ఫెన్షన్ కోసం మరణ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పాస్‌పుస్తకం జిరాక్సులతో మున్సిపల్ కార్యాలయం వద్దకు వచ్చి ధరఖాస్తు చేసుకోవాలని కమీషనర్ ప్రసన్నరాణి తెలిపారు.




## తాతా నిఖిల్‌కి ఎంపీ రవిచంద్ర నివాళులు





**తిరుమలాయపాలెం,జనవరి 28, ప్రభాతవార్త :**

ఇటీవల బెంగుళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు తాతా మధుసూదన్ అన్న కుమారుడు తాతా నిఖిల్ చౌదరికి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నివాళులర్పించారు. పిండిప్రోలు గ్రామంలోని నివాసంలో నిఖిల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. తాతా మధు ఆయన సోదరుడు విశ్వేశ్వరరావులను ఎంపీ రవిచంద్ర పరామర్శించి, ధైర్యం చెప్పారు. ప్రమాదం జరిగిన తీరును తెలుసుకుని ఓదార్చారు. ఎంపీతో పాటు అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు సామినేని వెంకటేశ్వరరావు, ముత్యాల వెంకట అప్పారావు, ధనుంజయ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ కార్యదర్శి సాలె ఉపేందర్ తాతా నిఖిల్‌కి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడారు. ఎంతో భవిష్యత్ ఉన్న నిఖిల్ మృతి చెందటం బాధాకర విషయమన్నారు.

## సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం అమలు చేయాలి



**నేలకొండపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:**

సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టంను వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బందెల వెంకయ్య డిమాండ్ చేసారు. సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం అమలు చేయాలని కోరుతూ అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యం లో నాయకులు శనివారం నేలకొండపలి్ల మండల తహసీల్దార్ దార ప్రసాదుకు వినతిపత్రం అందచేసారు. ఈ సందర్బంగా బందెల వెంకయ్య మాట్లాడుతూ అన్ని రకాల మిగులు భూములను ప్రభుత్వం పేదలకు పంచాలని, విద్యుత్ వినియోగదారుల మీద మోపిన ఏసిడి చార్జీల భారాన్ని ఉపసంహరించుకోవాలని, ఉపాధి కూలీలకు 200 రోజుల పని దినాలను కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టంను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐపికేఎంఎస్ మండల నాయకులు పగిడికత్తుల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, సివై పుల్లయ్య, పగిడికత్తుల రామదాసు, గాదె నర్సింహరావు, ఎం.విజయ్ పాల్గొన్నారు.

## ధర్నా పోస్టర్‌లను ఆవిష్కరించిన భవన నిర్మాణ కార్మికులు

**నేలకొండపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:**



ఫిబ్రవరి ఒకటవ తేదీన ఖమ్మం కలక్టరేట్ ముందు జరుగనున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఐఎఫ్‌టియు అనుబంధ తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు శనివారం నేలకొండపలి్ల నందు పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల నాయకులు రాజపుత్ర జనార్ధన్‌సింగ్, పగిడికత్తుల సాలయ్య, నాగరాజు, పగిడికత్తుల అర్జున్, వెంకటేష్, సైదులు, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

## హేమచంద్రాపురం అక్రమ వెంచర్లపై..

# నో యాక్షన్



**- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న రియల్టర్లు**
**- చోద్యం చూస్తున్న ప్రభుత్వ, సింగరేణి అధికారులు**

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 27 – ప్రభాతవార్త:**
"చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకొని ఏం లాభం..." అంటూ మన పూర్వీకులు చెప్పిన మాట ఊరకనే పోదండోయ్... వారు ఎంతో ముందుచూపుతో ఆలోచించి అన్న మాటలే అవి... ఏ పని అయినా సరే ముందే చేసుకుంటే తరువాత ఎలాంటి సమస్యలు రావని దాని అర్థం... అయితే అది కేవలం మనం చేసే పనిలోనే కాదు మరే ఇతర కార్యక్రమాలు, ఇతర వాటిలో కూడా ఈ సామెతను వాడుకోవచ్చు... అచ్చం అలానే అనిపిస్తోంది ఈ అక్రమ వెంచర్ల వ్యవహారం... ముందే అక్రమ వెంచర్లు పడుతున్నాయి... అధికారులు ఏమైనా యాక్షన్ తీసుకోండి అని చెప్పినా కానీ అధికారులు పట్టించుకోకపోవడంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రియల్టర్లు మరింతగా రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ స్థలమే కాదు... సింగరేణి స్థలం, ప్రైవేట్ స్థలాలను ఇలా అన్నింటిని కబ్జా చేసుకొని కలుపుకొని అందిన కాడికి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు ముందే గుర్తించి కట్టడి చేసి ఉంటే ఇప్పుడు ఈ సమస్య వచ్చి ఉండేది కాదుకగా అని ప్రజలు చెప్పకనే చెప్తున్నారు.

జిల్లా కేంద్రంగా భద్రాద్రి కొత్తగూడెం ఏర్పాటు కావడంతో పరిసర పంచాయతీలు, మండలాల్లోని భూముల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. అసలు ఎలాంటి అనుమతులు లేకుండానే దర్జాగా వెంచర్లను ఏర్పాటు చేసుకొని మరి అమ్మకాలు చేస్తున్నా ప్రభుత్వ, సింగరేణి అధికారులు మాత్రం చూసీ చూడనట్లుగానే వ్యవహరిస్తున్నారు. జిల్లా కేంద్రానికి అతి చేరువలో ఉన్న హేమచంద్రాపురం గ్రామంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్‌ని ఏర్పాటు చేశారు. అదే విధంగా బైపాస్‌రోడ్డు కూడా ఏర్పాటు కావడంతో ఇక ఇక్కడి భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో రైతుల వద్ద నుంచి ఎంతోకొంత డబ్బులు పడేసి ఆ భూములను చదును చేసుకొని వెంచర్లు ఏర్పాటు చేసుకొని ప్లాట్లుగా అమ్ముకుంటున్నారు. తమ వద్ద అన్ని పత్రాలు ఉన్నాయని, అనుమతులు కూడా తీసుకున్నామంటూ చెప్పి మరి అమాయకులైన ప్రజలను మోసం చేస్తున్నారు. అయితే పంచాయతీ తరపున కానీ, రెవెన్యూ పరంగా కానీ ఎలాంటి అనుమతులు లేకపోయినా పాల్వంచకు చెందిన ఓ రియల్టర్ దర్జాగా అక్రమ వెంచర్లను విక్రయిస్తున్నాడు. అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ, మండల ప్రజలు కోరుతున్నారు. దర్జాగా సింగరేణి స్థలాన్ని కూడా ఆక్రమించుకుంటున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.



**– వెంచర్లు కొంటున్నారా... జర జాగ్రత్త..!**
జిల్లా వాసులు... దూర ప్రాంతాల వారు ఎవరైనా సరే వెంచర్లు కొంటున్నారా... అయితే ఒక్కసారి ఆలోచించండి... అసలు వెంచర్లకు అనుమతులు ఉన్నాయా లేవా అని ఒక సారి పరిశీలన చేసుకోండి... డబ్బులు ఊరకనే రావు... మీరు ఎంతో కష్టపడి పైసా పైసా కూడబెట్టుకొని దాచుకున్న సొమ్మును అక్రమ వెంచర్లలో పెట్టి మోసపోకండి... అన్ని పత్రాలు ఉన్నాయా లేవా... లేదా మీకు తెలిసిన వారు ఎవరైనా ఉంటే ఆ స్థలాల గురించి ఎంక్వైరి చేయించుకొని అన్ని సరిగా ఉన్నాయని నమ్మకానికి వచ్చిన తరువాతనే స్థలాలను కొనండి... అయితే హేమచంద్రాపురంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న వెంచర్ల పక్కనే సింగరేణి స్థలం ఉంది. అయితే సింగరేని స్థలానికి హద్దుగా కట్టిన గోడను కూడా సదరు రియల్టర్ పడగొట్టి దాన్ని కూడా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నా సింగరేణి అధికారులు ఎలాంటి యాక్షన్ తీసుకోకపోవడం శోచనీయం. పలు అనుమానాలకు తావిస్తోంది.

# ఏసీడీల పేరుతో అదనపు భారం

**ప్రజలపై మోపొద్దు**
**-విద్యుత్‌శాఖ ఎస్సీ కార్యాలయం ఎదుట ధర్నా**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**




**ఖమ్మం, ప్రభాతవార్త**
ఏసీడీల పేరుతో అదనపు భారం ప్రజలపై మోపొద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మంలోని విద్యుత్‌శాఖ ఎస్సీ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ఏసిడి చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడుతూ పేదలపై, సామాన్యులపై రాష్ట్ర ప్రభుత్వం దొంగ చాటుగా భారాలను మోపడం సరైనది కాదని విమర్శించారు. ప్రజలపై అధిక చార్జీలు వసూలు చేయడం అన్యాయమన్నారు. బిల్లులు కట్టని వారి మొండి బకాయిల వారి ఆస్తులు జప్తు చేసుకోవాలని, కానీ రెగ్యులర్‌గా బిల్లులు కడుతున్న వారిపై ఇలా మొపడం దారుణమన్నారు. అధికారులు ప్రజలపై అదనపు చార్జీలు పెంచుకోవచ్చని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వటం దానిని అధికారులు నిబంధనలకు విరుద్ధంగా పాటించడం దారుణమన్నారు. ప్రభుతవ అధికారులు, బిల్ కలెక్టర్ల నిర్లక్ష్యమా లేక సిబ్బంది కొత్త వలన ఏమో గాని 30 రోజులకు రీడింగ్ తీయాల్సిన బిల్ కలెక్టర్ 40 రోజలుకు రీడింగ్ తీయడంతో ప్రజలపై రీడింగ్ పెరిగిపోయి స్లాట్ రేట్ మారిపోయి అదనపు బారాలు పెరుగుతున్నాయన్నారు. ఇది ఒక రకమైన దోపిడి జరుగుతున్న ప్రజలు కడుతూనే ఉన్నారని, కానీ అసలు కట్టణి వారిపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అధికారులు సమాధానం చెప్పాలన్నారు. సిబ్బందిని భర్తీ చేయాలని, ఉన్న సిబ్బందితో వెట్టి చాకిరి చేస్తున్నారని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం ద్వారా రెగ్యులర్ పోస్టులు ఇవ్వటం ద్వారా ఈ నష్టం జరగకుండా చూసుకోవచ్చన్నారు. జిల్లాలోని 75 శాతం ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ బిల్లులు, శాసనసభ్యులకు విశాలమైన భవనాలు, క్యాంపు కార్యాలయాలు నిర్మించారని, ఈ భవనాలు నిర్మించినప్పటి నుండి ఇప్పటి వరకు విద్యుత్ బిల్లులు చెల్లించిన దాఖలాలు లేవని ఆరోపించారు. పెండింగ్ బిల్లు చెల్లించేందుకు వరకు కార్యాలయాల్లో విద్యుత్ నిలిపివేయాలని, లేనిచో ఆస్తులు జప్తు చేయాలని, సామాన్యులపై భారాలు వేయవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు వై. విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, తాళ్లపల్లి కృష్ణ, ఎంఏ జబ్బార్, దొంగల తిరుపతిరావు, యర్రా శ్రీనివాసరావు, నందిపాటి మనోహర్, జిల్లా నాయకులు ఎస్‌కె. మీరా సాహెబ్, బోడపట్ల సుదర్శన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## జడ్పీ గోడౌన్‌కు ఈవీఎంల తరలింపు

**పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం, జనవరి 28, ప్రభాతవార్త :**
పాత కలెక్టరేట్ ఆవరణలో గల ఈవీఎంల గోడౌను జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలోని గోడౌన్‌కు తరలిస్తున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ పర్యవేక్షించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంను వైద్య కళాశాలకు కేటాయించిన సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈవీఎం గోదాములో ఉన్న ఈవిఎంలను శనివారం జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న స్ట్రాంగ్ రూమ్‌కు తరలిస్తున్నారు. అదే విధంగా జిల్లాకు నూతనంగా వచ్చిన 2603 బ్యాలెట్ యూనిట్‌లు 2034 కంట్రోల్ యూనిట్‌లను జడ్పీలోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపర్చి సీసీ ఫుటేజీలను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎం గిడ్డంగుల వద్ద విధులు నిర్వర్తించే పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సీసీ టీవీ కెమెరాల ద్వారా పరిశీలిస్తుండాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారి శిరీష, ఖమ్మం, కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారులు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, ఈసీఐఎల్ ఇంజనీర్లు భానుప్రకాష్, రాజుశేషు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దశరథ్, ఈఈ పంచాయితీరాజ్ కెవికె శ్రీనివాసరావు, ఎలక్షన్ తహాశీల్దార్ శ్రీనివాస్‌రావు, రాంబాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నుండి పగడాల నాగరాజు, బీజేపీ పార్టీ నుండి విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ నుండి గోపాలరావు, వైసీపీ పార్టీ నుండి కృష్ణమోహన్, సీపీఐ పార్టీ నుండి లక్ష్మీనారాయణ, సీపీఎం నుండి ప్రకాష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యసేవలో దంతెవాడ జిల్లా ఎస్పీ సిద్ధార్ధ్‌థివారీ

**భద్రాచలంకల్చరల్,ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారిని శనివారం ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రం దంతెవాడ జిల్లా ఎస్పీ సిద్ధార్ధ్‌థివారీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. భద్రా ద్రి చేరుకున్న ఈయనకు పట్టణ ఎస్సై మధుప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శ్రీస్వామి వారి దేవస్థానం వద్దకు తీసుకుని వచ్చారు. దేవస్థానం వద్దకు చేరుకున్న ఎస్పీకు సిద్ధార్‌థివారీకు దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా ఎస్పీ శ్రీస్వామి వారి అంతరాలయం ప్రాంగణం ముందు గల ధ్వజస్థంబాన్ని దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ దేవాలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## అధికారులు, సిబ్బందికి రోల్ క్లారిటీ ఉండాలి

**- వర్టికల్ ఇంచార్జి అధికారులతో ఎస్పీ సమీక్ష**

**కొత్తగూడెం క్రైం, జనవరి 28 – ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో అమలవుతున్న వర్టికల్స్‌పై పోలీస్ అధికారులు, సిబ్బందికి రోల్ క్లారిటీ ఉండాలని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో వర్టికల్ ఇంచార్జి అధికారులతో ఆయన సమీక్షించారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతీ ఒక్క అధికారి, సిబ్బందికి విధులను విభజించి వర్టికల్స్ రూపంలో వారి సేవలను వినియోగించడం జరుగుతుందని, ఎవరికి కేటాయించిన పనిని వారు బాధ్యతగా, సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అక్కడ పనిచేసే అధికారులు, సిబ్బంది వారికి న్యాయం చేకూర్చే విధంగా భరోసా కల్పించాలని కోరారు. పోలీస్‌శాఖలో వినియోగిస్తున్న సాంకేతికత పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐలు రాజగోపాల్, రమాకాంత్, సత్యనారాయణ, నాగరాజు, రాజు, వసంత్‌కుమార్, అబ్బయ్య, ఉపేందర్, నాగరాజు, రెడ్డి, ఎస్సై కార్తీక్, ఐటీ సెల్ సిబ్బంది, డీసీఆర్‌బీ సిబ్బంది పాల్గొన్నారు.